

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా

సంపుటి : 5 | సంచిక : 200 గురువారం | 02- 05 - 2024 | ఎడిటర్ : బరిగెల శివ | పేజీలు : 8 | వెల : 5.00

పబ్లిషర్స్ : తెలంగాణ హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూర్, తమిళనాడు చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్









# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా

సంపుటి : 5 సంచిక : 201 గురువారం 02- 05 - 2024 ఎడిటర్ : బరిగెల శివ ■ పేజీలు : 8 ■ వెల : 5.00

పబ్లిషర్స్ : తెలంగాణ హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూర్, తమిళనాడు చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్







## కడియం శ్రీహరి, వెంకట్రావులకు నోటీసులు



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్ :**
తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులుగా గెలిచి.. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. దీనికి కౌంటర్ దాఖలు చేయాలని వారిని హైకోర్టు ఆదేశించింది. మరోవైపు హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో వారిపై అనర్హత పిటిషన్‌ను ప్రభుత్వం తరపు న్యాయవాది స్పీకర్ కార్యాలయానికి అందజేశారు. ఈ నోటీసుల వ్యవహారంతో తెలంగాణ రాజకీయాల్లో కలకలం మొదలైంది. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి.. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావులపై అనర్హత వేయాలంటూ కూకట్‌పల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు కె.పి. వివేకానంద హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ క్రమంలో వారిద్దరికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను జూన్ 5వ తేదీకి వాయిదా వేసింది. గతేడాది నవంబర్ చివరిలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలుజరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అధికారాన్ని కట్టబెట్టారు. దాంతో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్‌లో పలువురు టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ గూటికి చేరారు. అయితే వరంగల్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా కడియం శ్రీహరి కుమార్తె కడియం కావ్య పేరును ఆ పార్టీ అధినేత కేసీఆర్ ప్రకటించారు. కానీ తాను బీఆర్ఎస్ తరఫున ఎన్నికల బరిలో నిలబడడం లేదంటూ.. అందుకు కారణాలు వివరిస్తూ.. కేసీఆర్‌కు ఆమె లేఖ రాసింది. అనంతరం కడియం శ్రీహరితోపాటు ఆయన కుమార్తె కావ్య బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి.. రేవంత్ రెడ్డి సమక్షంలో మూడు రంగుల కండువా కప్పుకున్నారు. ఇక వరంగల్ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కడియం కావ్య పేరును ఆ పార్టీ అధిష్టానం ఖరారు చేసింది. మరోవైపు భద్రాచలం నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన తెల్లం వెంకట్రావు సైతం ఆ పార్టీ రాజీనామా చేసి.. కాంగ్రెస్ పార్టీలో చేరారు.



# హెల్మెట్ గుర్తుతో.. ప్రాణరక్షణ

- బరిగెల శివ స్ఫూర్తి రాజ్యాంగానికి రక్షణ.
- పార్లమెంట్ ఎన్నికలవేళ హెల్మెట్ గుర్తు హవా.....
- అన్ని పార్టీల బలాబలాతో జోరుగా ప్రచారాలు సాగుతున్నాయి.
- ప్రజాసేవలో ఏ పార్టీ నిర్దిష్టమైన పూచికత్తు హామీలివ్వడంలేదు.
- సీరియల్ నెంబర్ 34 హెల్మెట్ గుర్తు శివకు కేటాయించబడినది.
- ఎన్నికల రసవత్తర పోరులో రగులుతున్న వేడి.
- గెలుపుకోసం తీవ్రంగా శ్రమిస్తున్న అన్నిపార్టీల అభ్యర్థులు.
- స్వతంత్ర అభ్యర్థిగా బరిగెల శివ అభ్యర్థిత్వం బహుళచర్చగా మారింది.
- సొంత పూచికత్తుతో సేవ చేయగల దమ్మేవరికుంది.
- రాజకీయాలకతీతంగా ప్రజాసేవ నాయకత్వాన్ని ప్రజలు బలపరుచాలి.
- గెలుపోటముల కన్నా జనచైతన్యం మిన్నంటున్న బరిగెల శివ.

**హైదరాబాద్, జై భీమ్ డెస్క్**
వరంగల్ పార్లమెంటు స్థానానికి నామినేషన్ దాఖలు చేసిన జై భీమ్ సంస్థ చైర్మన్ బరిగెల శివకు హెల్మెట్ గుర్తు కేటాయిస్తూ బ్యాలెట్ పేపర్లో సీరియల్ నెంబర్ 34ను వర్తింపజేస్తూ వరంగల్ జిల్లా ఎన్నికల అధికారిని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య నిర్ధారించారు. వరంగల్ పార్లమెంటు స్థానంకోసం పోటీలో నిలిచిన అభ్యర్థుల జాబితాను స్క్రుటిని అనంతరం విడుదల చేశారు. వరంగల్ పార్లమెంట్ ఎస్సీ నియోజకవర్గంలో బరిగెల శివ స్వతంత్ర అభ్యర్థిగా నిలుస్తుండడం ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రధానచర్చగా మారింది. బ్యాలెట్ గుర్తు హెల్మెట్‌ను కేటాయించడం పట్ల బరిగెల శివ ఆనందం వ్యక్తపరుస్తూ ఎన్నికల అధికారినికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ రాజకీయాల్లో గెలుపోటములు వ్యక్తిగత సామర్థ్యాన్ని బట్టి కాకుండా రాజకీయాల బలాబలాలను బెరీజుచేస్తూ ప్రజలు ఓట్లు వేయడం వల్ల తీవ్రనష్టం వాటిల్లే ప్రమాదముందని గుర్తుకు చేశారు. ప్రజాసేవలో వ్యక్తిగతంగా ప్రజల పట్ల కలిగివున్న అంకితభావ సేవను శ్వేతపత్ర రూపంలో ప్రతి అభ్యర్థి ప్రజల ముందుపెడుతూ ఓట్లు అడగాలని తెలిపారు. తనకు కేటాయించబడిన హెల్మెట్ గుర్తుపై అపారమైన గౌరవముందని హెల్మెట్ మానవ ప్రాణ రక్షణకు సింబల్గా గుర్తించబడినదని అదేతరహాలో గడిచిన 15 సంవత్సరాలుగా రాజ్యాంగ రక్షణపై రాజేంద్ర రక్షణపై ప్రజా సమస్యలపై ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ ప్రశ్నించే గొంతుకగా అలుపెరుగని పోరాటం కొనసాగిస్తూ తన వంతు కర్తవ్యం రాజ్యాంగ రక్షణకు కట్టుబడివున్నానని వరంగల్ ప్రజలకు తెలిపారు. రాజకీయాలకతీతంగా సేవ చేయడంలో ఉన్నంత గొప్ప అనుభూతి మరెందులో లేదని స్పష్టంచేశారు. రాజకీయాలంటేనే విమర్శ ప్రతి విమర్శలుగా ఘాటైన పదాలతో ప్రజలను అయోమయానికి గురిచేయడం శక్తి సామర్థ్యానికి మించిన

2లో..

## ఎన్‌కౌంటర్‌పై పోలీసులపై చర్యలు తీసుకోవద్దు

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్ :**



దిశా నిందితుల ఎన్‌కౌంటర్ కేసులో పోలీసు అధికారులకు ఊరట లభించింది. సిర్పూర్ కమిషన్ నివేదిక ఆధారంగా సదరు అధికారులపై చర్యలు తీసుకో వద్దని తెలంగాణ హైకోర్టు స్టే విధించింది. సిర్పూర్కర్ కమిషన్ నివేదికపై ఏడుగురు పోలీసు అధికారులు, షాద్నగర్ తహసిల్దార్ హైకోర్టును ఆశ్రయించారు. బుధవారం ఈ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరుగగా.. పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవద్దం టూ జస్టిస్ విజయ్ సేన్ రెడ్డి స్టే విధించారు. దిశా నిందితుల ఎన్‌కౌంటర్‌పై సిర్పూర్ కమిషన్‌ను సుప్రీం కోర్టు నియమించింది. ఈ క్రమంలో సిర్పూర్ కమిషన్ క్షేత్రస్థాయిలో పర్యటించడంతో పాటు పలువురిని విచారించింది. చివరకు దిశా నిందితులను ఎన్‌కౌంటర్ చేసిన పోలీసు అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకోవా లని సిర్పూర్ కమిషన్ సూచించింది. అయితే సిర్పూర్ కమిషన్ నివేదిక సరిగ్గా లేదంటూ హైకోర్టులో పోలీసు అధికారులు పిటిషన్ వేయగా.. విచారణ జరిపిన కోర్టు వారిపై చర్యలు తీసుకోవద్దంటూ స్టే విధించింది.

## సీఎంపై ఈసీకి ఫిర్యాదు

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్ :**
తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ పార్టీ ఈసీకి ఫిర్యాదు చేసింది. ఓయూ హాస్టల్స్ చీఫ్ వార్డెన్ సర్క్యులర్‌ను ఫోర్జరీ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంపై రేవంత్ రెడ్డిపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు బీఆర్ఎస్ పార్టీ పేర్కొంది. సీఎం రేవంత్‌పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఈసీకి విజ్ఞప్తి చేసింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఓయూలో నీటి కొరత, కరెంట్ కోత అంశాన్ని సోమవారం ఎక్స్ వేదికగా పోస్టు చేయడం, అది వైరల్‌గా మారడం.. డిప్యూటీ సీఎంసహా వివిధ శాఖల అధికారులు దిద్దుబాటు చర్యలకు దిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం సీఎం రేవం త్‌రెడ్డి కూడా దీనిపై స్పందించి 'ఫేక్'లో కాలేసినట్టుగా తెలుస్తున్నది. ప్రతి సంవత్సరం వర్సిటీ హాస్టళ్లు, మెస్‌లకు సెలవులు ప్రకటించడం సాధారణమేనని, నిరుడు కూడా కరెంటు కోతలు, నీటి కొరత ఉన్నట్టుగా పాత నోటీసును జత చేస్తూ



ట్వీట్ చేశారు. దీనిపై ఓయూ విద్యార్థి నాయకుడు నాగేందర్‌రావు కొడాటి ఎక్స్ వేదికగా స్పంది ంచాడు. అది ఫేక్ నోటీస్ అంటూ.. మండిపడ్డారు. ముఖ్య మంత్రి స్థాయిలో ఉండి, ఫేక్ నోటీసు ఎలా పోస్టు చేస్తారంటూ అసలు నోటీసు ఇది అంటూ పాత నోటీసు ను జత చేశారు. సీఎం పోస్టు చేసిన నోటీసులో ఈ ఏడాది మాదిరిగానే కరెంటు కోతలు, నీటి కొరత ఉన్నద ని అందులో పేర్కొనగా నాగేందర్‌రావు పోస్టు చేసిన నోటీసులో కేవలం ఒక నెల సమ్మర్ సెలవులు ఇస్తున్నట్టుగానే ఉన్నది.

## లోక్‌సభ బరిలో 525 అభ్యర్థులు



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్ :**
తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం 525 మంది పోటీలో ఉన్నట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావే శంలో ఆయన వివరాలు వెల్లడించారు. సికింద్రాబాద్‌లో అత్యధికంగా 45 మంది, ఆదిలాబాద్‌లో అత్యల్పంగా 12 మంది పోటీ చేస్తున్నారు. రాష్ట్రంలో 285 మంది స్వతంత్రు లు బరిలో ఉన్నారు. ఏడు స్థానాల్లో మూడు ఈవీఎంలు, 9 స్థానాల్లో రెండు ఈవీఎంలు వాడనున్నారు. శుక్రవారం నుంచి హోం ఓటింగ్ ప్రారంభం కానుంది. హైదరాబాద్‌లో 3,986 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశారు.

# హెల్మెట్ గుర్తుతో ప్రాణరక్షణ

మొదటిపేజీ తరువాయి

హామీలను ప్రజలకిస్తూ మోసగించడం దేనికోసం అంటూ ప్రశ్నించారు. రాజకీయ గుర్తింపు లేకుండా స్వతంత్రంగా, స్వచ్ఛందంగా, స్వతహాగా,సేవ చేయగల ధైర్యసాహసాలు ఎంతమందికున్నవంటూ ప్రశ్నిస్తున్నారు.వరంగల్ పార్లమెంటు స్థానంలో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీలో నిలిచినోళ్లందరు ఉద్యమకారులేనని ప్రశంసించారు. తెలంగాణ రాష్ట్రమంతట తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లాంచనమైనప్పటికీ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రాంతంఎంతో వెనుకబడిపోయిందని ఆవేదన చెందారు. ప్రధాన పార్టీలన్నీ ప్రభుత్వ ప్రతిపక్ష నాయకత్వపు బలబలాలతో ప్రజల్ని మాయమాటలకు గురిచేస్తున్నారని ఎద్దెవచేశారు.ఎన్నికలంటేనే డబ్బు ప్రభావం ప్రజలపై రుద్దడం నాయకులకు అలవాటుగా మారిపోయిందన్నారు. పైసా పంచకుండా ఓట్లుసంపాదించి నిజమైన గెలుపును ఆస్వాదించగలరని ప్రధాన పార్టీలకు సవాల్ విసిరారు. హెల్మెట్ గుర్తు ప్రాణ రక్షణకు ఎంత ప్రధానమో అంతే ప్రదానంతో ప్రజల్లో నిస్వార్ధమైన సేవచేయగలనని హామీయి చ్చారు. తనుచేస్తున్న ప్రజాసేవపై ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలతో పాటు తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలు నిస్సందేహంగా గూగుల్ ను సంప్రదిస్తూ తన పోరాటపటిమను వీక్షించి తెలుసుకోగలరని కోరినారు. స్వార్థపూరిత రాజకీయాల కోసం ప్రజల్ని ప్రలోభాలకు గురిచేయాల్సిన అవసరం తనకు లేదన్నారు. తనతోపాటు ప్రతి అభ్యర్థి నిజాయితీగా ప్రజల ముందు నిలవాలని పిలుపునిచ్చారు. వరంగల్ పార్లమెంట్ ప్రజలు సమర్థవంతమైన నాయకత్వాన్ని బలపరుస్తూ గెలిపించుకోవాలని తెలిపారు. స్వార్థం ముదిరిన రాజకీయాల తో ప్రజలకెప్పుడూ ప్రమాదమేనని దాన్ని విస్మరిస్తే తప్ప వరంగల్ ప్రాంతం అభివృద్ధి జరగదని గుర్తుకుచేశారు. కోకోల్లాలుగా ఆస్తుల సంపాదకులు రాజకీయాల్లో నిలుస్తుం డడం దానికి తోడు రాజకీయ శక్తి కలిగిన కుటుంబాల నేపథ్యం కలిగియుండడం బలాన్ని చేకూరుస్తున్న అంశమైన ప్పటికీ ప్రజాసేవలో మాత్రం అంతటి ప్రావిణ్యాన్ని చూపించ లేకపోతున్నారని విమర్శించారు. ఎన్నుకున్న ప్రజలకు ఎగనా మం పెడుతూ ప్రజాసేవను వ్యక్తిగతలకు వాడుకునే నాయ కులే నేటి రాజకీయాల్లో ఎక్కువై ముదిరిపోయారన్నారు. వరంగల్ ప్రజలారా ముక్తకంట మేధావులారా నిస్వార్థపు రాజకీయాలను ప్రభావితం చేయండి సామాన్య ప్రజలను చైతన్యపరుచండి ఉమ్మడి వరంగల్ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపించుటకు సమర్థవంతమైన సమూహాశక్తిగా నిలవడంటూ బరిగెల శివ వేడుకున్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన ఇంద్రకరణ్ రెడ్డి



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

లోక్‌సభ ఎన్నికల వేళ బీఆర్ఎస్ పార్టీకి గట్టి దెబ్బే తగిలింది. బీఆర్ఎస్ పార్టీకి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి రాజీనామా చేశారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల బాధ్యులు దీపాదాస్ మున్షీ.. ఇంద్రకరణ్ రెడ్డికి కాంగ్రెస్ కుండువా కప్పి.. పార్టీలోకి ఆహ్వానించారు.గతేడాది నవంబర్‌లో తెలంగాణ అసెంబ్లీకి ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం కొలువు తీరింది. అనంతరం రేవంత్ చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్‌లో భాగంగా కారు పార్టీలోని పలువురు కీలక నేతలు హస్తం గూటికి చేరిన సంగతి తెలిసిందే.అయితే అసెంబ్లీ ఎన్నికలు అయిన కొద్ది రోజులకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి కె. జానారెడ్డితో ఇంద్రకరణ్ రెడ్డి భేటీ అయ్యారు. దీంతో ఆయన పార్టీ మార్పుపై ఊహగానాలు ఊపందుకొన్నాయి. అనంత రం సీఎం రేవంత్ రెడ్డితో సైతం ఆయన సమావేశమయ్యారు. దాంతో ఇంద్రకరణ్ రెడ్డి పార్టీ మార్పు అనివార్యమంటూ ఓ చర్చ సైతం నడిచింది.అయితే ఉమ్మడి ఆదిలాబా ద్ జిల్లా నిర్మల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇంద్రకరణ్‌రెడ్డి రాకను తీవ్రంగా వ్యతిరేకించాయి. ఈ నేపథ్యంలో ఆయన ఆగిపోయారు. అయితే తొలుత తన కేడర్‌ను కాంగ్రెస్ పార్టీలోకి పంపి.. అనంత రం ఆయన పార్టీ మారేందుకు ఇంద్రకరణ్ రెడ్డి వ్యూహాత్మకంగా అడుగులు వేసినట్లు సమాచారం. ఆ క్రమంలో ఆయన బుధవా రం కారు పార్టీకి బై బై చెప్పేసి.. హస్తం పార్టీకి స్నేహ హస్తం అందించారు. అయితే రాష్ట్ర విభజన సమయంలో జరిగిన ఎన్నిక ల్లో.. అంటే 2014లో నిర్మల్ నుంచి బీఎస్ పీ ఎమ్మెల్యేగా ఇంద్రకరణ్ రెడ్డి గెలుపొందా రు. అనంతరం తెలంగాణ సీఎం కేసీఆర్ చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్‌లో భాగంగా ఆయన కారు పార్టీలో చేరారు.ఆ క్రమంలో కేసీఆర్ కేబినెట్‌లో ఆయన దేవాదాయ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అయితే ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీకి ఓటర్లు ప్రతిపక్ష హోదా కట్టబెట్టారు. దీంతో ఆ పార్టీలో కేసీఆర్ వెంట దశాబ్దాలుగా అడుగులు వేసిన వారు సైతం.. ఒకొక్కరుగా పార్టీని వీడుతున్నారు. ఆ క్రమంలో ఇంద్రకరణ్ రెడ్డి కారు పార్టీని వీడారు.

# కోవిషీల్డ్ వ్యాక్సిన్‌పై ఆందోళన వద్దు



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

'కోవిడ్ నివారణ కోసం వేసుకున్న కోవిషీల్డ్ వ్యాక్సిన్ వల్ల రక్తం గడ్డ కడుతోంది. అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. అనారోగ్యం బారిన పడుతున్నాం. రక్తనాళాల్లో కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని" ఇటీవల కొంతమంది ఇంగ్లాండ్ కోర్టులో ఫిర్యాదు చేశారు. కోవి షీల్డ్ వ్యాక్సిన్ తయారుచేసిన ఆస్ట్రా జనేకా అనే కంపెనీని కోర్టుకు ఈడ్చారు. అయితే అప్పటిదాకా తాము తయారు చేసిన వ్యాక్సిన్ లో ఎటువంటి లోపాలు లేవని, సైడ్ ఎఫెక్ట్స్ అసలే తలెత్తవని అస్ట్రా జనేకా స్పష్టం చేసింది. కానీ, ఎప్పుడైతే ఇంగ్లాండ్ వాసులు కోర్టుకు ఎక్కారో అప్పుడు మాట మార్చింది. "సైడ్ ఎఫెక్ట్స్ ఎక్కడో ఓ చోట ఉంటాయని" సన్నాయి నొక్కులు నొక్కింది. దీంతో ఆస్ట్రా జనేకా కంపెనీ తీరు పట్ల నిన్నటి నుంచి విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో కోవిషీల్డ్ వ్యాక్సిన్ తయారీ పట్ల వైద్య రంగానికి సంబంధించిన నిపుణులు రకరకాల వ్యాఖ్యానాలు చేశారు. కోవిడ్ సమయంలో భారత్ చీఫ్ ఎపిడిమియాల జిస్ట్, ఐసీఎంఆర్ సీనియర్ శాస్త్రవేత్త సమీరన్ పాండా కీలక విషయాలు వెల్లడిం చారు. ఇంతకీ ఆయన కోవి షీల్డ్ వ్యాక్సిన్ పట్ల ఏమంటున్నారంటే..


**భయపడాల్సిన అవసరం లేదు**

"వ్యాక్సిన్ తీసుకున్న వారిలో రక్తం గడ్డలు కట్టిన ఆనవాళ్లు కనిపించలేదు. ఏ వ్యాక్సిన్ అయినా ఎంతో కొంత దుష్పరిణామాలు కలిగిస్తుంది. కోవి షీల్డ్ కూడా అంతే. అందువల్ల ప్రజలు భయపడాల్సిన అవసరం లేదు. మనదేశంలో కోవిడ్ సమయంలో చాలామంది కోవి షీల్డ్ వ్యాక్సిన్ వేసుకున్నారు. అప్పట్లో ఆస్ట్రాజనేకా ప్రజలు భయాందోళనకు గురవుతారని దాని సైడ్ ఎఫెక్ట్స్ గురించి పెద్దగా చెప్పలేదు. కానీ, ఇప్పుడు ఆ వ్యాక్సిన్ వేసుకున్న వారిలో సైడ్ ఎఫెక్ట్స్ ఉన్నాయని చెప్పడానికి శాస్త్రీయ ఆధారాలు లేవు.ఆ కంపెనీ బాధ్యులు సైడ్ ఎఫెక్ట్స్ గురించి ఇంగ్లాండ్ లో కోర్టు ఎదుట చెప్పారు.డ్రగ్ డెవలప్మెంట్ లేదా వ్యాక్సిన్ డెవలప్మెంట్ లో శాస్త్రీయ ఆధారాలు చూపించిన తర్వాతే ఏ కంపెనీ అయినా వాటిని బయటకు విడుదల చేస్తుంది. అలా చేయకుండా వ్యాక్సిన్ నేరుగా మార్కెట్లోకి రిలీజ్ చేయలేదు. కోవిడ్ సమయంలో నేను చీఫ్ ఎపిడిమియాలజిస్ట్ గా ఉన్నాను. సాధారణంగా ఒక అంటువ్యాధి ఎక్కువకాలం మనగడలో ఉండదు. కోవిడ్ కూడా అంటువ్యాధి కాబట్టి దానిని నిరోధానికి ఒక శాస్త్రీయ విధానం అంటూ లేదు కాబట్టి అప్పట్లో ప్రపంచం చాలా సవాళ్లు ఎదుర్కొంది. అప్పట్లో ఒక వ్యాక్సిన్ అభివృద్ధి అయిందంటే మామూలు విషయం కాదు. పైగా క్లినికల్ ట్రయల్స్ కూడా విజయవంతమయ్యాయి. కాబట్టి ఆ వ్యాక్సిన్ పై ఎవరికీ, ఎటువంటి సందేహం కలగలేదు.

**గుండెపోటు మరణాల గురించి**

"ఆస్ట్రా జనేకా తయారుచేసిన వ్యాక్సిన్ కు, ఆకస్మిక గుండెపోటు మరణాలకు ఎటువంటి సంబంధం లేదు.ఆ వ్యాక్సిన్ పై మన దేశ శాస్త్రవేత్తలు నిరంతరం పరిశోధనలు జరిపారు. వారు తమ నివేదికలు కూడా వెలువరించారు. ఇందు లో టీకాకు, ఆకస్మిక గుండెపోటు మరణాల కు ఎటువంటి సంబంధం లేదని వారు పేర్కొన్నారు.ఇప్పుడు తాజాగా రక్తం గడ్డకట్టే అంశం తెరపైకి వచ్చింది. కాబట్టి దీనిపై తదుపరి పరిశోధన జరుగుతుంది. కోవిడ్ సమయంలో ఆ వైరస్ ను నిరోధించేందుకు ప్రపంచ వ్యాప్తంగా కోవిషీల్డ్ వ్యాక్సిన్ వినియోగించారు ఆ వ్యాక్సిన్ వేసుకున్న వారిలో రక్తం గడ్డ కడుతుందని చెబుతున్నా రు. అయితే ఎంత మేర రక్తం గడ్డ కడుతోంది,గడ్డకట్టే శాతం ఎంత ఉందో తెలుసుకోవడం కూడా ఇక్కడ ముఖ్యమే. అది సాధారణంగా ఉందా? లేక అంతకంటే ఎక్కువ ఉందా అనేది తేడాల్సి ఉంది. ముందుగానే చెప్పినట్టు రక్తం గడ్డకట్టే తీరు పట్ల పరిశోధనలు జరుగుతున్నాయి. ప్రపంచంలో చోటుచేసుకుంటున్న మరణాలకు ఇంతవరకు స్పష్టమైన కారణం అంటూ ఏదీ లేదు. అలాంటప్పుడు అనవసరమైన ప్రచారాన్ని సాధ్యమైనంత వరకు మానుకోవాలని" సమీరన్ పాండా పేర్కొన్నారు. దేశ ప్రజల తరఫున ఆస్ట్రా జనేకా కు వ్యతిరేకంగా ఇంగ్లాండ్ కోర్టులో మాట్లాడతారా? అనే ప్రశ్నకు సమీరన్ పాండా స్పష్టత ఇచ్చారు. " ప్రతి డ్రగ్ డెవలప్మెంట్ సమయంలో శాస్త్రీయ సాక్ష్యం నిరూపించాల్సి ఉంటుంది. అందువల్ల ఒక్క వ్యాక్సిన్ వల్లే ఇలాంటి దుష్పరిణామాలు జరుగుతున్నాయని చెప్పడం కష్టమవుతుంది. పైగా వ్యాక్సిన్ వేసుకున్న వ్యక్తి ఆరోగ్య పరిస్థితి గురించి కోర్టు ఎదుట స్పష్టంగా చెప్పాల్సి ఉంటుంది. ఏ కంపెనీ కూడా సైడ్ ఎఫెక్ట్స్ ఉన్న వ్యాక్సిన్ ను మార్కెట్లో రిలీజ్ చేయదని" సమీరన్ పాండా పేర్కొన్నారు.

# ఇంత వేడా.. వందేళ్ల రికార్డు బ్రేక్?




**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణలో ఎండల తీవ్రత అధికంగా ఉంది. ఎన్నడూ లేని విధంగా 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు దాటాయి. నల్లగొండ, ఖమ్మం వంటి ప్రాంతాల్లో నిన్న 46 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయినట్లు వాతావరణ శాఖ తెలిపింది. తెలంగాణలో ఎండల తీవ్రత కారణంగా ఎనిమిది మంది ఇప్పటి వరకూ మరణించారని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఎండల తీవ్రతతో పాటు వేడిగాలులకు కూడా ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఉదయం ఏడు గంటల నుంచే తెలంగాణలో ఎండతీవ్రత ఎక్కువగా ఉంది. ప్రజలు బయటకు రావడానికే భయపడిపోతున్నారు. ఎండల తీవ్రత ఎలా ఉందంటే నడిరోడ్డు మీద దోసె వేసేటంత స్థాయిలో ఎండల తీవ్రత ఉందంటే ఆశ్చర్యపోక తప్పదు.

**వందేళ్లలో ఎన్నడూ లేని విధంగా**

గత వందేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఎండల తీవ్రత ఈ ఏడాది ఎక్కువగా ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. రహదారులన్నీ ఉదయం నుంచే బోసి పోయి కన్పిస్తున్నాయి. కర్ఫ్యూ వాతావరణం నెలకొంది. హైదరాబాద్ నగరంలో రోడ్లన్నీ ఖాళీగానే దర్శనమిస్తున్నాయి. సాయంత్రం నాలుగు గంటలు దాటిన తర్వాత మాత్రమే ప్రజలు బయటకు వచ్చేందుకు ఇష్టపడుతున్నారు. చిరు వ్యాపారులు కూడా ఉదయం ఆరు గంటలకే తమ దుకాణాలను తెరుస్తున్నారు. ఎవరైనా నిత్యావసర వస్తువులు, కూరగాయలు కొనుగోలు చేయాలంటే ఉదయం ఏడు గంటల లోపే బయటకు వచ్చి వెళుతున్నారని,అందుకే తాము కూడా వేళలను మార్చుకున్నామని తెలిపారు.

**రాత్రి పూట కూడా**

రాత్రి పూట కూడా ఉక్కపోత వీడటం లేదు. వేడి గాలులతో అనేక మంది ఇబ్బంది పడుతున్నారు. మే నెల గడిచేదెట్లా? అని ఆందోళన చెందుతున్నారు. అనేక మంది ఇప్పటికే వడదెబ్బ తగిలి ఆసుపత్రి పాలయ్యారు. మరికొందరు ఇంట్లోనే చికిత్స పొందుతున్నారు.తీవ్రమైన జ్వరంతో పాటు ఒళ్లునొప్పులు కూడా ఉంటుండటంతో వైద్యులను సంప్రదిస్తున్నారు.డీహైడ్రేషన్ కు గురి కాకుండా నీరు ఎక్కువగా తీసుకోవాలని వైద్యులు కూడా సూచిస్తున్నారు.మే నెలలోకి ఎంటర్ అవడంతో ఎండలు మరింత ముందిరే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. అవసరమైతే తప్ప బయటకు ఎవరూ రావద్దని కూడా హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

# రాజ్యాంగాన్ని ముక్కలు చేస్తోన్న బీజేపీ

**న్యూఢిల్లీ, జై భీమ్ న్యూస్**

బీజేపీ కేంద్రంలో తిరిగి అధికారంలోకి వస్తే.. రాజ్యాంగాన్ని ముక్కలు చేస్తుందని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ విమర్శిం చారు. మధ్యప్రదేశ్‌లోని భింద్ జిల్లాలో మంగళవారం నిర్వహించిన ర్యాలీలో ఆయన మాట్లాడారు. పేదలు, దళితులు, ఎస్టీ, బీసీలకు హక్కులు కల్పించిన రాజ్యాంగాన్ని.. కేంద్రంలో బీజేపీ తిరిగి అధికారంలోకి వస్తే ముక్కలుగా చేసి, విసిరికొడుతుందని అన్నా రు. పేదలు, దళితులు, గిరిజనులు, బీసీలకు రాజ్యాంగం మహాత్మాగాంధీ ఉపాధి పథకం, భూ హక్కులు, రిజర్వేషన్లు సహా పలు హక్కులను కల్పించిందని అన్నారు. మోడీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాం గాన్ని విసిరికొట్టాలనే నిర్ణయానికి వచ్చిందని చెప్పారు. బీజేపీ ప్రభుత్వం రిజర్వేషన్లకు వ్యతిరేకం కానప్పుడు .. ప్రభుత్వ సంస్థలను, రైల్వేలు, ఇతర సంస్థలను ఎందుకు ప్రయివేట్‌పరం చేస్తోందని విమర్శించారు. ప్రధాని మోడీ కేవలం 22 నుంచి 25 మంది పారిశ్రామిక వేత్తలను బిలియనీర్లుగా మారిస్తే .. కాంగ్రెస్ కోట్లాది మంది మహిళలను లక్షాధికారులను చేస్తుందని అన్నారు. భింద్ లోక్‌సభ (ఎస్సీ-రిజర్వ్‌డ్) స్థానం నుండి బీజేపీ సిట్టింగ్ ఎంపీ సంధ్యా రారుపై కాంగ్రెస్ ఎమ్మెల్యే ఫూల్ సింగ్ బరయ్యను పోటీకి దింపింది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# ఈసీ మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన ఉండాలి

**రాజన్న సిరిసిల్ల జిల్లా, జై భీమ్ న్యూస్**

లోక్ సభ ఎన్నికల పోలింగ్ పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు ఎన్నికల ప్రక్రియ, ఎన్నికల కమిషన్(ఈసీ) మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి అన్నారు. పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాల్లో నిర్వర్తించాల్సిన బాధ్యతలపై ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు , ఓపీఓలకు సిరిసిల్ల పట్టణంలోనీ గీతా నగర్జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వేములవాడ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో శిక్షణా కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.పోలింగ్ డే రోజు ప్రిసైడింగ్ ,సహాయ ప్రిసైడింగ్ అధికారులు చేయాల్సిన విధులపై దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియ, ఎన్నికల కమీషన్ నిర్దేశించిన నియమ, నిబంధనల పై ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలు అవగాహన కలిగి ఉంటే నమ్మకం తో పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించవచ్చని పేర్కొన్నారు. హ్యాండ్ బుక్ ఫర్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్ బుక్ లోని అన్ని నిబంధనలను జాగ్రత్తగా చదవాలని సూచించారు.ఎన్నికల సమయంలో పాటించాల్సిన విధులపై ఎన్నికల కమిషన్ అందించే పుస్తకాలను సంపూర్ణంగా చదవాలని, ముఖ్యమైన సెక్షన్, నిబంధనలు హైలైట్ చేసుకోవాలని, మనం నిబంధనల ప్రకారం ప్రవర్తిస్తే ఎలాంటి ఇబ్బందులు ఎదురుకావని స్పష్టం చేశారు. పోలింగ్ జరిగే సమయంలో పోలింగ్ కేంద్రాల్లో పాటించాల్సిన నిబంధనలు, కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వివి ప్యాట్ మధ్యలో కనెక్షన్, ఓటింగ్ కంపార్ట్మెంట్ రూపొందించడం, ఓటరు గోప్యంగా తన ఓటు హక్కు వినియోగించేందుకు అవకాశం కల్పించడం వంటి ఏర్పాట్లపై ప్రెసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలు తీసుకోవాల్సిన చర్యలు, వారికి ఉన్న హక్కులు, బాధ్యతలను సంపూర్ణంగా తెలుసుకొని ప్రతి పోలింగ్ అధికారికి అవగాహన



కల్పించాలని కలెక్టర్ సూచించారు.గత ఎన్నికల సమయంలో ఎదురైన సమస్యలు, అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అవి పునరావృతం కాకుండా వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై చర్చించాలని పేర్కొన్నారు. మాక్ పోలింగ్ కు ఏజెంట్ లు రాకపోతే అనుసరించాల్సిన విధానం, మాక్ పోల్ నిర్వహణ, పోలింగ్ పూర్తి అయిన తర్వాత చేయాల్సిన పనులపై వివరించారు. పోలింగ్ రోజు ఏమైనా సందేహాలు ఉన్న, సమస్యలు ఎదురైనా సెక్టార్ అధికారులకు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు.కాగా ఈ శిక్షణ కార్యక్రమాలు నేడు (గురువారం) కూడా కొనసాగనున్నాయి.కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఏఆర్ఓలు పూజారి గౌతమి, రాజేశ్వర్, సిరిసిల్ల ఆర్డీఓ రమేష్, సీపీఓ పిబి శ్రీనివాస చారి, తహసీల్దార్లు షరీఫ్ మొహినోద్దీన్ మహేష్ కుమార్, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

# 52శాతం పిట్‌మెంట్‌తో పీఆర్సీ ప్రకటించాలి



**హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)**

కొత్త పీఅర్సీని వెంటనే ప్రకటించాలని, కాలాయాపణతో ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతారని తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి అన్నారు. తెలంగాణ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ (ఎచ్ – 1725) అధ్వర్యంలో బుధవారం నాడు బీఅర్.కే భవన్‌లో పీఅర్సీ కమిటీ సభ్యులతో సమావేశమైన యూనియన్ నాయకులు ఉద్యోగుల జీత భత్యాలు ఇతర అలవెన్స్ లలో గల వ్యత్యాసాలపై చర్చించారు. అలాగే కొత్త పీఅర్సీలో వేతన స్థిరీకరణ, మాస్టర్ స్కేల్ ఇతర అలవెన్స్‌ల వంటి అంశాలపై పలు సూచనలు చేస్తు గత పీ.ఆర్.సీ లో నోషనల్ ఇంక్రిమెంట్ పేరుతో ఉద్యోగులు 3 సంవత్సరాల వేతనాన్ని నష్టపోయారని, ఈ పీఆర్సీలో నైనా 52 శాతం ఫిట్మెంట్ తో పీఆర్సీని వెంటనే ప్రకటించాలని కోరారు. ఇక వైద్య ఆరోగ్య శాఖలో పనిచేసే ఉద్యోగులందరికి రిస్క్ అల్లవెన్స్ మంజూరు చేయాలని, ఆరోగ్య శ్రీ ఇంటెన్సివ్ అమౌంట్ ఫార్మసీ విభాగం వారికి అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో ఉన్న నిబందనలకు అనుగుణంగా ఎం.ఎన్.ఓ లకు ఆదనపు హెచ్.ఆర్.ఎ ఇవ్వాలని, ఫార్మసిస్టులు, లాబ్ టెక్నిషియన్లకు ఆప్తాలమిక్ అసిస్టెంట్లతో సమానంగా పేస్కేల్ ను సవరించాలని, ఫార్మసీ గ్రేడ్1, లాబ్ టెక్నీషియన్ గ్రేడ్ 1 లకు హెడ్ నర్స్ తో సమానంగా, ఫార్మసీ సూపర్ వైజర్, జూనియర్ అనలిస్ట్, చీఫ్ రేడియోగ్రఫర్లకు నర్సింగ్ సూపరింటెండెంట్ తో సమానంగా వేతనాలను సవరించాలని కోరారు.పారామెడికల్, ఫిజియోథెరపీ, ఫార్మసీ, లాబ్, రేడియాలజీ సిబ్బందికి యూనిఫాం అలవెన్స్ మంజూరు చేయాలని కోరారు. ఆప్రాన్ ధరించే ప్రతి ఉద్యోగికి కూడా యూనిఫాం అలవెన్స్ ఇవ్వాలని, అలాగే కాంట్రాక్టు ఉద్యోగులందరికీ మినిమం టైం స్కేల్ ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఇందిరా శ్రీలక్ష్మి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కే వీరేష్ బాబు రాష్ట్ర కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, యూనియన్ నాయకులు అల్తాఫ్ అలీ తదితరులు పాల్గోన్నారు

# ఆయుధాలు అప్పగించేదే లేదు..!

**జై భీమ్ న్యూస్ డెస్క్:**

స్థానికుల నుంచి స్వాధీనం చేసుకున్న ఆయుధాలను తరలించేందుకు ప్రయత్నించిన సైన్యాన్ని వందలాది మంది మహిళలు అడ్డుకోవడంతో మణిపుర్‌లో మంగళవారం ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. వారిని చెదరగొట్టేందుకు గాల్లోకి కాల్పులు జరిపినా ఫలితం లేకపోయింది. అధికారుల వివరాల ప్రకారం... బిష్ణుపుర్ జిల్లాలోని కుంభీ ప్రాంతంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సైనిక సిబ్బంది.. ఆయుధాలు, మందుగుండు సామగ్రితో కూడిన రెండు వాహనాలను అడ్డుకున్నారు. ఇది గమనించిన వాహనాల్లోని వారు వాటిని అక్కడే వదిలేసి పరారయ్యారు. కొద్దిసేపటికే మీరా పైబీ బృందానికి చెందిన వందలమంది మహిళలు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆ ఆయుధ సామగ్రి తమకు అప్పగించాలని డిమాండ్ చేశారు. గత ఏడాది మేలో మొదలైన అల్లర్లు ముగిసేవరకు ఎలాంటి ఆయుధాలు జప్తు చేయొద్దన్నారు. ఈక్రమంలో రోడ్డును దిగ్బంధించి ఆర్మీ కాన్వాయ్‌ను కదలనీయకుండా అడ్డుకున్నారు. వారిని చెదరగొట్టేందుకు బలగాలు గాల్లో కాల్పులు జరిపినా ఫలితం లేకపోయింది. ఈమేరకు సమాచారం అందుకున్న రాష్ట్ర పోలీసులు వెంటనే అక్కడికి చేరుకున్నారు. ఆ ఆయుధాలను పోలీసులకు అప్పగిస్తామని సైనిక సిబ్బంది చెప్పడంతో మహిళలు శాంతించారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజేందర్ రావుని గెలిపించాలి



**వేములవాడ, జై భీమ్ న్యూస్**

వేములవాడ పట్టణంలోని మహాలింగేశ్వర్ గార్డెన్ లో వేములవాడ నియోజకవర్గ స్థాయి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాలా రాజేందర్ రావు..ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ ,ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, పిసిసి అధికార ప్రతినిధి డా రియాజ్. సమావేశంలో పాల్గొన్న వేములవాడ నియోజకవర్గ మండల అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు,ఇతర ముఖ్య నేతలు..ఆది శ్రీనివాస్ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే 13వ తేదిన జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో మన అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుని అత్యధిక మెజారిటీ తో గేలిపించడానికి వేములవాడ నాయకత్వం తీవ్రంగా కృషి చేయాలన్నారు. కొనరావుపేట ,వేములవాడ అర్బన్,రూరల్ కార్నర్ మీటింగ్స్ ఉన్నాయి.ఇప్పటికే మేడిపల్లి, బీమారం, కథలపూర్ మండలాల్లో ఇప్పటికే ఎన్నికల కార్నర్ మీటింగ్స్ పూర్తయ్యాయి..3న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్ల వస్తున్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో చివరి 10 రోజుల్లో వార్డు వార్డుకు ఇంటింటికీ తిరిగి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపి వేములవాడ లో కూడా కాంగ్రెస్ జెండా ఎగురవేసాం..ఇప్పుడు పార్లమెంట్ సభ్యుడుగా వెలిచాల రాజేందర్ రావును గెలిపిద్దామన్నారు.వారి తండ్రి జగపతి రావు ఎమ్మెల్యే ,ఎమ్మెల్సీ ,మార్క్ ఫెడ్ చైర్మన్‌గా చేశారు.రాజేందర్ రావు చదువుకున్న వ్యక్తి..మృదుస్వభావి. రాజేందర్ రావుని సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ,రేవంత్ రెడ్డి బలపరిచిన వ్యక్తి రాజేందర్ రావు ఎంపిగా గెలిపిస్తే మరింత అభివృద్ధి సాధించవచ్చు గత ఎన్నికల్లో ఎలాగైతే కష్ట పడ్డారో ఇప్పుడూ కూడ ప్రతీ ఒక్కరూ ఓక సుశక్తులైన సైనికుడు లాగా పని చేయాలన్నారు. మన ప్రాంతం ఉండి మెజారిటీ ఎక్కువ ఇస్తే రేవంత్ రెడ్డి మన ప్రాంతానికి ఎక్కువ నిధులు కేటాయించే అవకాశం ఉందన్నారు.గతంతో సంఘాల వారీగా వారిని ఎలాగైతే ఒప్పించి మెప్పించారో అలాగే ఇప్పుడు కూడ అలానే సంఘాలను కలసి ఓట్లను అభ్యర్థించాకి..ఇది గెలిస్తే ఎంపిటిసి ,జడ్పీటిసి ,సర్పంచ్ ఎన్నికల్లో అన్ని గెలుచుకోవచ్చు ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కార్యక్రమాలు వివరించాలన్నారు.బండి సంజయ్ ప్రసాద్ పథకం ద్వారా వేములవాడ కొండగట్టు లకు ఏమైనా తెచ్చాడ..?మన ముఖ్యమంత్రి వేములవాడ నియోజకవర్గానికి 10 కోట్ల నిధులు కేటాయించారు.. 34 కుల సంఘాలకు , మంచి నీటికి ,రోడ్లకు నిధులు ఇచ్చాం.వడ్ల కొనుగోలు గ్రామాల్లో మొదలయ్యాయి..గత సంవత్సరంకి..ఇప్పటికీ తేడా తీయండి.ఇప్పటి వరకు 95 వేల టన్నుల వడ్లు తీశాం.. గత సంవత్సరం ఇదే మే డే రోజు వరకు 5 వేల టన్నులు కూడా కొనలేదు.20 రోజుల క్రితమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాం..ఇప్పటి వరకు 40 శాతం కొనుగోలు పూర్తైంది..వెలిచాల రాజేందర్ రావు ని గెలిపించండి.బండి సంజయ్ పొన్నం ప్రభాకర్ తల్లిని అవమానించారు..బండి సంజయ్ కి వేములవాడ ప్రాంతం నుండి తగిన బుద్ధి చెప్పాలి.గత ప్రాంతం లో ఇచ్చిన మెజారిటీ కంటే ఎక్కువ తేవాలి.వేములవాడ నియోజకవర్గంలో బలంగా ఉన్నామనే ఇంటెలిజెన్స్ రిపోర్ట్ ద్వారా తెలుసుకొని 8 వ తేది మోడీ నీ వేములవాడ కి తీసుకొస్తున్నారు.బీజేపీ మళ్ళీ అదికారంలోకి వస్తె ఎస్సి ఎస్టీ బీసీ ల రిజర్వేషన్లు తొలగిస్తారు. ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకుపోవలి.పాంచ్ న్యాయ నీ గడప గడప కి తీసుకుపోవలి..రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే మహిళలకు , నిరుద్యోగులకు ఏటా లక్ష రూపాయల సహాయం..ప్రతి రోజూ ప్రజల్లో ఉందాం.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజేందర్ రావుని గెలిపించాలని కొరారు.

# హక్కుల సాధనకై ఉద్యమించాలి

**మహబుబ్‌నగర్ (జై భీమ్ న్యూస్)**






138వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా తెలంగాణ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ ఆద్వర్యంలో బుధవారం నాడు మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) వైద్య రెగ్యులర్, కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్, శానిటేషన్, పేషెంట్ కేర్ సెక్యూరిటీ, సూపర్వైజర్ సిబ్బందితో ఆస్పత్రి ప్రాంగణంలో భారీ కార్మిక ర్యాలీ నిర్వహించి ఏఐటీయూసీ పతాకాన్ని ఆవిష్కరించారు. ముందుగా తెలంగాణ ప్రజానాట్య మండలి కళాకారుల ఆట పాట కార్మికుల్ని ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం ఆసుపత్రి కార్మికులకు ఏఐటీయూసీ నేతలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం కార్మికులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగాతెలంగాణ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతు వైద్య ఉద్యోగులు, కార్మికుల సమస్యల పరిష్కారానికి వారి సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొవాలని డిమాండ్ చేసారు. రెగ్యులర్ సిబ్బంది పెండింగ్ డిఏలు, సరెండర్, జిపీఎఫ్ తదితర పెండింగ్ బకాయలను వెంటనే విడుదల చేస్తు కాలాయాపణ చేయక వెంటనే పీఆర్సీ ని అమలు చేయాలని డిమాండ్ చేసారు. కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ సిబ్బందికి సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ నేతలు మధుసూదన్ రెడ్డి, పి.సురేష్, కోటేశ్వర్ రెడ్డి, అరుణ్, కిషోర్, గోపాల్ నాయక్, చెన్నయ్య, జె నరసింహ, మొగులయ్య దేవానంద్, రంగన్న , బాలకోటి, యాదయ్య, అంజి రామకృష్ణ, రాఘవేందర్ నైసన్ యుగంధర్ రెడ్డి మున్నా పద్మ. దేవీ, వసంత సత్యమ్మ, వరలక్ష్మి, ఇందిరా లక్ష్మి, అంజమ్మ, నాగలక్ష్మి మంగమ్మ, సునీత, పద్మ జ్యోతి, అలివేలమ్మ భాగ్యలక్ష్మి, శ్యామల, వసంత ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన నాగరాజు

**వేములవాడ, జై భీమ్ న్యూస్**



బీఎస్పీ పార్టీ వేములవాడ పట్టణ అధ్యక్షులు తాళ్లపెల్లి నాగరాజ్, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నేతృత్వంలో, రవాణా శాఖ మంత్రి బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు, తాళ్లపెల్లి నాగరాజ్ కు సీనియర్ కాంగ్రెస్ నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కార్మికులకు ఇండ్ల స్థలాల అందించాలి



**వేములవాడ జై భీమ్ న్యూస్**

ప్రపంచ కార్మిక దినోత్సవం సంధర్భంగా వేములవాడ మండల హమాలీ కార్మిక కార్యాలయం ముందు సంఘ గౌరవ అధ్యక్షులు పొలాస నరేందర్ జెండాను ఎగురవేశారు. రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కార్మికులు చాలీ, చాలని కూలీలతో, వేతనాలతో కష్టాలతో జీవనాన్ని సాగిస్తున్నారని నరేందర్ అన్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు చెపట్టుచున్న సంక్షేమ పథకాలు ముందుగా అన్ని వర్గాల కార్మికులకు అందేలాగ చుడాలన్నారు. ముందుగా కార్మికులకు ఇండ్ల స్థలాలను, డబుల్ బెడ్ రూమ్ లను, కూలీలను, వేతనాలను పెంచాలని, అన్ని రకాల పెన్షన్లు అందించాలని, ఉచిత విద్య, వైద్యమ్, ప్రమాద భీమా వంటి సౌకర్యాలు కల్పించి వాటిని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాలను నరేందర్ కోరారు.జెండా కార్యక్రమంలో పాల్గొన్నవారు గజ్జెల శేఖర్ అద్యక్షులు, కార్యదర్శి గుండమ్ బాలయ్య సంఘ నాయకులు లచ్చయ్య, శంకర్,మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా కాంగ్రెస్ నాయకుల ప్రచారం



**జనగామ జిల్లా, జై భీమ్ న్యూస్ :**

మండల కేంద్రంలోని తమ్మడపల్లి జి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో పనిచేస్తున్నటువంటి కూలీల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహిస్తు కాంగ్రెస్ పార్టీ నిలబెట్టిన అభ్యర్థి కడియం కావ్య చేతి గుర్తుకు ఓటేయ్యాలని కొరుతు భారత ప్రధానిగా రాహుల్ గాంధీని చేయాలంటే కాంగ్రెస్ ప్రవేశపెట్టిన పథకాలను ఇంటింటా ప్రజల్లోకి తీసుకుపొయి కాంగ్రెస్ పార్టీ ని గెలిపించాలని కొరడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో అన్నం బ్రమ్మరెడ్డి, అన్నెపు అశోక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పోరాటాలతోనే హక్కుల సాధన సాధ్యం

**అమీర్ పేట్ (జై భీమ్ న్యూస్)**

పోరాటాలతో సాధించుకున్న ఫలితాలను స్మరించుకుంటు పోరాట స్పృతిని పెంపోందించికొని హక్కుల సాధనకు ఉద్యమించాలని డాక్టర్ దేవి నాగేశ్వరి పిలుపు నిచ్చారు. మేడే సందర్బంగా రాష్ట్ర క్షయ శిక్షణాకేంద్రంలో బుదవారం నాడు నిర్వహించిన కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు కామ్రెడ్ శాంత్ కుమార్, సీనియర్ కామ్రెడ్ మజీద్ యూనియన్ జండాను ఆవిష్కరించారు. అనంతరం ముఖ్యఅథితిగా పాల్గోన్న డాక్టర్ దేవి నాగేశ్వరి మాట్లాడుతు మేడే ఉత్సవాలను మన దేశంలోనే కాక ప్రపంచం లోని అనేక దేశాలలో జరుపుకుంటారని తెలిపారు. మేడే (కార్మిక దినోత్సవం) ఒక గొప్ప చారిత్రాత్మక చైతన్య దినమని అభివర్ణించారు. బ్రాంచ్ అధ్యక్షులు కామ్రెడ్ శాంత్ కుమార్ మాట్లాడుతు కార్మిక లోకం చేసిన ఉద్యమ పోరాటాలతో బానిసత్వం, వెట్టి చాకిరికి వ్యతిరేకంగా శ్రమ దోపిడిని ఎదురిస్తు కీలక హక్కులు సాధించుకున్న రోజే మేడే అని తెలిపారు. రవికుమార్ సంతోజు మాట్లాడుతు కార్మిక లోకానికి మేడే ఒక పెద్ద పండగ రోజని, పోరాటాలతో శ్రమకు తగిన గుర్తింపును, రోజుకు 8.గంటల పని హక్కును సాధించుకన్న రోజును మేడేగా ( కార్మిక దినోత్సవం) జరుపుకుంటున్నామని తెలిపారు. చికాగోలో కొంత మంది మహనీయులు ఉద్యమ పోరాటాలతో రక్తాన్ని చిందించి కేవలం తమ దేశంలోనే కాక ప్రపంచానికే కొత్త వెలుగులు అందించారని తెలిపారు. కాని 1985 తరవాత అన్ని రంగాలలో చోటుచేసుకున్న ప్రైవేటైజేషన్, లిబరలైజేషన్, గ్లోబలైజేషన్ పరిణామాల వల్ల అసంఘటిత కార్మిక వర్గాల కార్మిక చట్టాలు అమలుకునోచుకోవడం లేదు. ముఖ్యంగా ఎక్కడ శ్రమను దోచుకునే అవకాశం ఉంటే అక్కడ కంపెనీలు పుట్టుకొస్తు కార్మికుల హక్కులు కాలరాచి శ్రమ దోపిడికి పాల్పడుచున్నాయి. దీనికి కారణం పెట్టుబడిదారి వ్యవస్త. ఇది ఉన్నంత కాలం ఎక్కువ గంటలు పని చేయిస్తు కార్మికుల శ్రమ దోపిడికి పాల్పడడం సర్వసాధారణమై పోయిందని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మహబుబ్ అలీ, నసీర్, యాసీన్, ఖాధర్, ఫారుక్, ఆజం, నీరజ, వీణ, అనురాధ, హరిక, రాధిక, సుధాకర్, అలీం, రవి, ప్రదీప్, నరేష్, బాలకుమార్, గోపాల్, లక్ష్మి, స్వప్న , జ్యోతి, శ్రావన్, గంగాధర్, భారతమ్మ, విజయలక్ష్మి, అక్బరీబేగం, జ్ఞానేశ్వరి తదితరులు పాల్గోన్నారు.

# మల్లన్న' గుండెపై' మరువలేని పోట్లు

- ▶▶ మల్లన్న పోరాటం సమాజాన్ని మేల్కొలిపే పుస్తకం
- ▶▶ సమాజాన్ని ప్రభావితం చేసిన సాహస వీరునిగా మల్లన్న
- ▶▶ కుట్రదారులచేతుల్లో బలైతాడన్నప్పటికీ పోరాటం ఆపలేదు.
- ▶▶ జీవితం లెక్కచేయకుండా కొండంత ధైర్యంతో గర్జించిన మొనగాడు.
- ▶▶ మల్లన్న పేరులోనే మెరుపు వీరునిగా గుర్తింపుంది
- ▶▶ కుటుంబాన్ని సైతం పక్కనపెట్టి సమాజాన్నే ఊపిరిగా భావించిన ఉద్యమవీరుడు
- ▶▶ రౌడీల దాడులు... రాక్షసుల మెరుపు కుట్రలు మల్లన్న సాహసం ముందు తోకముడిచాయి
- ▶▶ పధాన పార్టీలు మల్లన్న పోరాటానికి ప్రత్యక్షంగా అండగా నిలవలేకపోయాయి
- ▶▶ 7200 స్థాపించిన మల్లన్న యువతలో ఉద్యమ స్ఫూర్తిని నింపాడు
- ▶▶ ఉద్యమ వీరుడు మల్లన్నకు ఉద్యమాభి వందనాలు



**హైదారాబాద్, జై భీమ్ న్యూస్**

తీన్మార్ మల్లన్న పేరు వింటేనే శరీరం లోని రోమాలన్ని నిక్కబొడిచే జలధరింపులు సంభవిస్తాయి. ఉద్యమ నిఘంటువు మల్లన్న చేసిన పోరాటాలు దేశస్థాయిలో నిలిచిపోతాయి. మల్లన్నను శత్రువులుగా భావించిన రాజకీయ నాయకుల చేతుల్లో బలైతాడని తెలిసినప్పటికీ శత్రువుల కుట్రలకు ఎదురొడ్డి పోరాడుతూ తన గుండెను ముందుచూపాడే తప్ప పిరికితనం ప్రదర్శించలేదు. మల్లన్నకు అధికారంలేదు పలుకుబడిలేదు, ఆర్థికసహకారంలేదు, వ్యాపారాలు లేనప్పటికీ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం పట్ల మల్లన్న కొనసాగించిన పోరాటాలు మర్చిపోలేని ఘట్టాలు. శత్రువులు సైతం ఏంగుండె "రా"బాబు వీడిదంటూ బెంబేలెత్తిపోయే ఉద్యమాల్లో యుద్ధం ప్రకటించిన మల్లన్న సావో రేవో పోరాటంలోనే తేల్చుకుంటానంటూ ఏకంగా అత్యంత శక్తివంతమైన గత కేసీఆర్ ప్రభుత్వాన్ని డీ అంటే ఢీ కొట్టిన పుణ్యాన అక్రమ కేసులు, మెరుపు దాడులు, రౌడీల చే దెబ్బలు, నెలల తరబడి జైలు జీవితాలు చవిచూడాల్సిన పరిస్థితులు నెలకొల్పబడ్డాయి. కాకా.. కాకా అంటూ కేసీఆర్ కాకను ఓడించేంతవరకు నిద్ర, హోరాలు లెక్క చేయకుండా ఒంటరిగా పోరాడిన వీరుడు మాత్రం ముమ్మాటికి మల్లన్నేనని చెప్పుకోవాలి. తెలంగాణ సమాజానికి చీటపురుగుల్లా తయారైన రాజకీయ నాయకులను చెడుగుడులాడిన మల్లన్నకు సముచిత గౌరవం దక్కలేకపోవడం బాధాకరమైనది. లెక్కించలేని నిందలతో ఉక్కిరిబిక్కిరి చేసినప్పటికీ కాస్తైన తగ్గని మల్లన్న గౌరవం. చిల్లర ప్రావీణ్యులతో సోషల్ మీడియా వేదికగా మల్లన్నను చిత్రహింసలు పెట్టిన వెధవలకు తన ఎదుగుదలే ఒక గుణపాఠంగా మారనుంది. గత గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇంచుమించు పల్లాను "గుల్లా "చేశాడు. మల్లన్న గెలుపు లాంచనమవుతున్న వేళ కుట్రలో భాగంగా ఓటమిపాలయ్యాడు. పైసా పంచని మల్లన్న లక్షపైచిలుకు ఓట్లు సాధించడం బహుశా దేశప్రధాని వల్ల కూడాకాదేమో. మల్లన్న పోరాటాన్ని గుర్తించిన ఉద్యమవీరుడు సీఎం రేవంత్ రెడ్డి వరంగల్, ఖమ్మం, నల్గొండ, ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసేందుకు తీన్మార్ మల్లన్నకు టికెట్ కేటాయించి సముచిత స్థానంతో గౌరవించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటులో మారుమోగించిన ప్రచారాలతో తెలంగాణ ప్రజల్ని మేల్కొలిపిన మల్లన్న కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు భాగస్వామ్య అతీతుడయ్యారు. గుండెలు చింపుకొనే పోరాటం, గుండెలనిండా ధైర్యం, ఏంగుండెరా బాబు నీదంటూ శత్రువుల సైతం జడుసుకునే దైర్య సాహసాలు ప్రదర్శించిన మల్లన్నకు అక్రమ కేసులు జైలు జీవితం మల్లన్న పోరాటంలో కొత్త మలుపు ఉద్యమాన్ని రేకెత్తించాయి. మల్లన్న త్యాగం కోసం మల్లన్న బాటలోనే మేమంతా నడుస్తామంటున్న తెలుగు రాష్ట్రాల యువత తండోపతండాలుగా ముందు కొస్తున్నారు. "మల్లన్నా"నీ పోరాటం ఒక శిఖరాగ్రం, నీ ధైర్యం ఒక ఉద్యమ సంస్థానానికి స్ఫూర్తి, నీ విశ్వాసం ప్రజలను చైతన్య పరచడం. నీ ఏకాగ్రత సమాజాన్ని శాసించే ఒంటరి పోరుకు నిదర్శనం. మార్నింగ్ న్యూస్ విత్ తీన్మార్ మల్లన్నతో ఖండాలు ఉపఖండాలు దాటి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న మీ సింప్లిసిటీకి రానున్న కాలంలో పేరుగాంచిన సేవలందించే ప్రతిభావంతునిగా ఉన్నత రాజకీయ శక్తివంతునిగా సమాజాన్ని మేల్కొల్పే నవ మేధావిగా ఎల్లవేళలా ఆయురారోగ్యాలతో కలకాలం ప్రజల మధ్యలో జీవిస్తూ ప్రజలతో మమేకమై సేవ చేయాలని పరితప్పిస్తున్న మీ వీరాభిమానులం..

బరిగెల శివ
తీన్మార్ మల్లన్న టీం
ఐనవోలు మండల
అధ్యక్షులు
ఫోన్: 9704635510



## అదనపు బ్యాలెట్ యూనిట్ల ఎఫ్ఎల్‌సి పరిశీలన

**వరంగల్ జిల్లా, జై భీమ్ న్యూస్**




ఏనుమాముల మార్కెట్ యార్డ్ లోని ఈవీఎం గోడౌన్‌లో ఈసిఐఎల్ నుండి అదనంగా స్వీకరించిన వెయ్యి బ్యాలెట్ యూనిట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈసిఐ ఎల్ ఇంజనీర్లచే మొదటి దశ చెకింగ్ (ఎఫ్ఎల్ సి) నిర్వహించడం జరిగింది. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ స్థానంలో 42 మంది అభ్యర్థులు బరిలో ఉన్నందున మూడు బ్యాలెట్ యూనిట్లను ఉపయోగించాల్సిన పరిస్థితి ఏర్పడడంతో ఎలక్షన్ కమిషన్ ఈసీఐఎల్ నుండి అదనంగా పంపిన 1000 బ్యాలెట్ యూనిట్లు జిల్లా కేంద్రంలోని ఏనుమాముల మార్కెట్ యార్డులో గల వెర్ హౌస్ కేంద్రానికి మంగళవారం రాత్రి చేరుకున్నాయి. ఎఫ్ఎల్ సీ పూర్తయిన తర్వాత రెండవ రాండమైజెషన్ నిర్వహించి జిల్లాలోని వరంగల్ తూర్పు, వర్ధన్నపేట నర్సంపేట నియోజక వర్గం నియోజకవర్గాలకు బ్యాలెట్ యూనిట్లు కేటాయిస్తామని కలెక్టర్ ఆన్నారు. ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, కలెక్టరేట్ ఎన్నికల పర్యవేక్షకులు విశ్వ నారాయణ, తహసీల్దార్ ఇక్బాల్, ఉప తహసీల్దార్ రంజిత్, కాంగ్రెస్, బీఎస్పీ, వైయస్సార్సీపి, టిడిపి, ఎంఐఎం, స్వతంత్ర, రాజకీయ పార్టీల ప్రతినిధులు రాజేష్, అనిల్ కుమార్, రజినీకాంత్, శ్యామ్, ఫైజుద్దీన్, వినోద్ కుమార్, ఈసీఐఎల్ ఇంజనీర్స్ ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుల మతాల అడ్డు గోడల్ని కూల్చేది రక్తందానం మాత్రమే



**సత్యసాయి జిల్లా, జై భీమ్ న్యూస్ :**

హిందూపురం పట్టణంలోని దీపు బ్లడ్ బ్యాంక్ లో రామయ్యకు ఏ పాజిటివ్ రక్తం అవసముంటే టిప్పు సుల్తాన్ మానవతా రక్తదానం సభ్యులు హాజీ హిదాయత్ రక్త దానం చేశారు. టిప్పు సుల్తాన్ మానవతా రక్తదాన సంఘం వ్యవస్థాపకులు ఉమర్ ఫారూఖ్ ఖాన్ దృష్టికి వస్తే సహకారం అందించారు. టిప్పు సుల్తాన్ రక్త దాన సంఘం వ్యవస్థాపకులు ఉమర్ ఫారూఖ్ ఖాన్ మాట్లాడుతూ ప్రపంచంలో 4.5కోట్ల మంది తలసీమియా వ్యాధితో బాధపడుతుండగా భారతదేశంలో మూడు కోట్ల యాభై లక్షల మంది తలసీమియా మహమ్మారి తో బాధ పడుతున్నారని ప్రతి 20రోజులకు రక్తందాతల ద్వారా దొరకక పోతే మరణమే శరణ్యమని ప్రతి 18సంవత్సరాలనుండి 55సంవత్సరాల ఆరోగ్యవంతులు బ్లడ్ బ్యాంక్ రక్త నిధికి వెళ్లి స్వచ్ఛ%శీ%దంగా రక్తదానం చేసి కోట్లాది తలసీమియా బాధితులకు ప్రాణదానం చేయవలసిన బాధ్యతను నిర్వర్తించాలని విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛందంగా రక్తనిధికి వెళ్లి రక్తదానం చేస్తూ రక్తదానాన్ని వ్యసనంగా మార్చుకోవాలని అన్నారు. కుల మతాలకు వర్గ వర్ణాలకు అతీతంగా అనునిత్యం అత్యవసర సమయాల్లో టిప్పు సుల్తాన్ రక్తదాన సంఘం దాదాపు 1200 మంది దాతలతో అత్యవసర సమయాల్లో సహకరిస్తున్నారని ఇప్పటి వరకు దాదాపు 14000 మందికి రక్తం శస్త్ర చికిత్సలకు ప్రసావాలకు తలసీమియా బాధితులకు ఆదు కొన్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిప్పు సుల్తాన్ రక్తదాన సంఘం నాయకులు దండోరా నాయకులు ఆంజి నేయులు, ఖాసీం హుసేన్ బాషా, తదితరులు పాల్గొని రక్తదాతను అభినందించారు.

## ఘనంగా మేడే ఉత్సవాలు



**రాయపర్తి, జై భీమ్ న్యూస్**

ప్రపంచ కార్మిక దినోత్సవం పురస్కరించుకొని రాయపర్తి మండలం తిరుమలాయపల్లి గ్రామంలో సిపిఐ మండల కార్యదర్శి గాజు యాకయ్య జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో హమాలీ యూనియన్ కార్మికులు వశపాక కొమురయ్య, వశపాక మొగిలి, ఆటో యూనియన్ అధ్యక్షులు మెరుగు రంజిత్ గౌడ్, చెల్లోజు నాగయ్య, శీలా ఎల్లారెడ్డి, ఆడేపు నరసింహా రాములు, వశపాక నర్సయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వశపాక కుమార్, వివిధ కుల వృత్తుల కార్మికులు పాల్గొని మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.

## కళాకారునికి ఘన సన్మానం



**వరంగల్ జిల్లా, జై భీమ్ న్యూస్**

వరంగల్ ప్రాంతానికి చెందిన శ్రీపాద సతీష్ ను నంది అవార్డుకు ఎంపిక చేసి అందజేశారు. తెలుగు సంస్కృతి సాహితి సేవా ట్రస్టు హైదరాబాద్ ఆధ్వర్యంలో వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ మాచవరం గౌరీ శంకర్ అధ్యక్షతన హైదరాబాదులోని చిక్కడపల్లిలో గల త్యాగరాజ గాన సభ కళాభవన్‌లో శ్రీపాద సతీష్ కు జాతీయస్థాయి నంది అవార్డును ప్రముఖ పండితులు దైవజ్ఞ శర్మ, జబర్దస్త్ కమెడియన్ అప్పారావు చేత జాతీయస్థాయి మహానంది అందుకున్న సందర్భంగా బుదవారం శ్రీపాద సతీష్‌ని సన్మానించిన వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ నాకు ఈ జాతీయస్థాయి నంది అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని, నన్ను నంది అవార్డుకు ఎంపిక చేసిన తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్టు నిర్వాహపులకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి బ్యాంక్ చైర్మన్ మార్నెని రవీందర్ రావు, వర్ధన్నపేట నియోజకవర్గం అధికార ప్రతినిధి నిమ్మని శేఖర్ రావు, ఐనవోలు మండల ప్రజా ప్రతినిధులు, మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోడలి గొంతు కోసి చంపిన మామ

**జగిత్యాల జిల్లా, జై భీమ్ న్యూస్**



అనుమానంతో కోడలిని మామ గొంతు కోసి హత్య చేశాడు. ఈ ఘటన జగిత్యా ల జిల్లా సారంగాపూర్ మండలంలో ఈరోజు ఉదయం చోటు చేసుకుంది. రేచపల్లి గ్రామానికి చెందిన వివాహితను ఆమె మామ ఆకుల రాజిరెడ్డి బుధవారం తెల్లవారుజామున హత్య చేసినట్లు తెలుస్తుంది. మృతురాలి భర్త తిరుపతి రెడ్డి ఉపాధి నిమిత్తం విదేశాలకు వెళ్లాడు. అయితే కోడలికి అక్రమ సంబంధం ఉందనే అనుమానంతోనే మామ హత్య చేసినట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. బాధితురాలికి ఇద్దరు కూతుళ్లు ఉన్నారు

## ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారుల పాత్ర కీలకం



**వరంగల్ జిల్లా, జై భీమ్ న్యూస్**

ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. బుధవారం ఎల్.బి కళాశాలలో ప్రిసైడింగ్ (పిఓ), అసిస్టెంట్ ప్రిసైడింగ్ (ఏపిఓ)లకు ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ శిబిరాన్ని ఏఆర్ఓ/బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి డిఈఓ సందర్శించి కొనసాగుతున్న శిక్షణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇట్టి శిక్షణ అధికారులకు అత్యంత ముఖ్యమని, శిక్షణ పొందుతున్న ఎన్నికల సిబ్బందికి ఎలాంటి సందేహాలు ఉన్న నివృత్తి చేసుకోవాలని, తొలి సారి శిక్షణ పొందుతున్న సిబ్బంది జాగ్రత్తగా పరిశీలిస్తూ అనుమానాలను నివృత్తి చేసుకుంటూ నేర్చుకోవాలని, ఎన్నిక నిర్వహణ విధానం లో భాగంగా బ్యాలెట్, కంట్రోలింగ్ యూనిట్, వివి ప్యాట్ ల అమరిక తదితర అంశాల గురించి అధికారులు సంపూర్ణ అవగాహన కలిగివుండాలని, దీని కొరకు మధ్యాహ్నం సెషన్ లో ప్రాక్టికల్ గా బ్యాలెట్, కంట్రోలింగ్ యూనిట్, వివి ప్యాట్ ల అమరిక నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న అధికారులకు పోస్టల్ బ్యాలెట్ అందజేస్తామని, శిక్షణ పొందు అధికారులు అట్టి ఓటు వినియోగానికి వీలుగా ఇక్కడే ఫెలిటిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసి సిసి కెమెరాలు అమర్చడం జరుగుతుందని, ఆయా రాజకీయ పార్టీల , పోలింగ్ ఎజెంట్ లు కూడా ఇక్కడ అందుబాటులో ఉండాలని కలెక్టర్ సూచించారు. నర్సంపేట అసెంబ్లీ నియోజక వర్గానికి చెందిన పిఓ, ఏపిఓలకు బిట్స్ కళాశాలలో, వర్ధన్నపేట అసెంబ్లీ నియోజక వర్గానికి చెందిన పిఓఏపిఓ లకు బొల్లికుంటలోని వాగ్దేవి కళాశాలలో శిక్షణ అందజేస్తున్నామని డిఈఓ తెలిపారు. ఈ సందర్భంగా ఏఆర్ఓ/ జిడబ్ల్యూ ఎంసీ కమీషనర్ మాట్లాడుతూ శిక్షణ పొందు అధికారులకు చాలెంజ్ ఓటు టెండర్ ఓటు టెస్ట్ ఓటుపై ప్రత్యేక దృష్టి సారించాలని, మాక్ పోల్ నిర్వహణ తీరుపై అవగాహన కలిగి ఉండాలని, సిబ్బంది 12(ఎ) ఫారంను హెల్ప్ డెస్క్ లో అందజేయాలని సూచించారు. శిక్షణలో భాగంగా ఉదయం 300, సాయంత్రం 300 మంది పిఓలు, ఏపిఓలు శిక్షణ పొందినట్లు అధికారులు తెలియజేశారు. ఇట్టి శిక్షణ కార్యక్రమంలో నోడల్ అధికారి బాల కృష్ణ తహశీల్దార్ నాగేశ్వర్ రావు డిఎల్ఎంటిలు కృష్ణ రెడ్డి, కల్పన, ఏఎల్ఎంటిలు సందీప్ కుమార్, కనకయ్య నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## లోక్ సభ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత

**రాజన్న సిరిసిల్ల జిల్లా, జై భీమ్ న్యూస్**

లోక్ సభ ఎన్నికలను పురస్కరించుకొని శాంతియుత ఎన్నికల నిర్వహణకు గత ఎన్నికల్లో జరిగిన లోతుపాటులు పునరావృతం కాకుండా క్షేత్రస్థాయిలో చేపట్టవలసిన భద్రత ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడు తూ.. లోక్ సభ ఎన్నికలను పకడ్భద్బందీగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలన్నారు. ఎన్నికల సంఘం నియంత్రణలో క్రమశిక్షణతో పని చేయాలన్నారు. ఎన్నికలలో ఎటువంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలన్నారు. జిల్లాలో పరిధిలో ఏర్పాటు చేసిన చోట్ల చెక్ పోస్టులతో పాటుగా విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇస్తూ డైనమిక్ చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి ముమ్మర తనిఖీలు నిర్వహిస్తూ అక్రమంగా తరలిస్తున్న డబ్బు, మద్యం అడ్డుకట్ట వేయాలన్నారు. ఎన్నికల విధులకు సంబంధించిన నిర్దిష్టమైన సూచనలను తమ కింది స్థాయి సిబ్బందికి అందించాలన్నారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే సిబ్బందికి కూడా ఎన్నికల నిబంధనల మీద అవగాహనను కల్పించడానికి సిబ్బందితో సమావేశాలు ఏర్పాటు సంపూర్ణ పరిజ్ఞానం కల్పించాలన్నారు. అధికారులు, సిబ్బంది గత ఎన్నికల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ భద్రత చర్యలు చేపట్టాలన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది తరచు పోలింగ్ కేంద్రాలకు సందర్శిస్తూ పోలింగ్ కేంద్రాల వద్ద క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలని, ఎన్నికల విధులకు ఆటంకం కలిగించేలా ప్రవర్తించే వ్యక్తుల మీద నిఘా వేసి ఉంచాలని సూచించారు. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ఓటర్లను ప్రలోభపరిచేలా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తూ, ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తూ అక్రమ నగదు, మద్యం, ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ లో వాహనాల తనిఖీ, డైనమిక్ చెక్ పోస్ట్ లు పెట్టి ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలన్నారు. లోక్ సభ ఎన్నికల సందర్భంగా సోషల్ మీడియా పై దృష్టి సారించాలని, విద్వేషాలు రెచ్చగొట్టేలా, ప్రజలను తప్పుదోవ పట్టించేలా వచ్చే ప్రకటనలు, ఫొటోలు షేర్ చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ రాహుల్ రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీలు చంద్రశేఖ ర్ రెడ్డి, నాగేంద్రాచారి, మురళి కృష్ణ, సర్వర్ , సిఐలు రఘుపతి, సదన్ కుమార్, శ్రీనివాస్, పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE

# ఇండోనేషియాలో బద్దలైన అగ్నిపర్వతం

**జై భీమ్ న్యూస్ డెస్క్:**

ఇండోనేషియాలోని మౌంట్ రువాంగ్ అగ్నిపర్వతం బద్దలై పెద్ద మొత్తంలో బూడిదను, లావాను వెదజల్లుతోంది. ఐదు కిలోమీటర్లకు పైగా లావా ప్రవహిస్తోంది. ఈ నెలలోనే ఈ అగ్నిపర్వతం పలుమార్లు విస్ఫోటనం చెందిందని, ఉన్నత స్థాయి అలర్ట్‌ను జారీ చేశామని అధికారులు తెలిపారు. దీంతో ఆ సమీప ప్రాంతాల నుండి ఆరు వేల మందికి పైగా ప్రజలను ఖాళీ చేయించారు. ఇంకా వేలాదిమందిని తరలించాల్సి వుంది, ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ ప్రతినిధి అబ్దుల్ ముహారి పత్రికా సమావేశంలో తెలిపారు. సైన్యం, పోలీసులు ఈ తరలింపు కార్యక్రమంలో పాల్గొంటున్నారని చెప్పారు. ప్రజలు, అధికారులు అలసత్వం ప్రదర్శించరాదని, అగ్నిపర్వతం ముప్పు పూర్తిగా తొలగిపోలేదని అగ్నిపర్వత అధ్యయన వ్యవహారాల సంస్థ హెచ్చరించింది. ఇండోనేషి యాలోని ఉత్తర సులవేశి ప్రావిన్స్‌లో వున్న రువాంగ్ అగ్నిపర్వతం స్థానిక కాలమానం ప్రకారం తెల్లవారు జామున 1.15 గంటలకు విస్ఫోటనం చెందింది. ఆ తర్వాత రెండుసార్లు కూడా లావా, బూడిదను వెదజల్లింద ని ఆ సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. ఆకాశంలో దాదాపు ఐదు కిలోమీటర్లకు పైగా ఎత్తున బూడిద మేఘాలు తయార య్యాయని పేర్కొంది. అగ్నిపర్వతం క్రియాశీలంగా వుండి నిప్పులు



కక్కుతున్నప్పుడు పెద్ద పెద్ద రాళ్లు, దుమ్ము ధూళి వచ్చే ప్రమాదముందని, ప్రజలు సమీప ప్రాంతాల్లో వుండరాదంటూ హెచ్చరించడంతో రువాంగ్‌కు ఏడు కిలోమీటర్ల మేర నిషిద్ధ ప్రాంతంగా ప్రకటించారు. యుద్ధ నౌకను, సహాయ నౌకను రంగంలోకి దించారు. సునామీ కూడా వచ్చే ప్రమాదముందని, అందువల్ల తీర ప్రాంతాల్లో



ఎవరూ వుండొద్దంటూ ప్రభుత్వ ప్రతినిధి హెచ్చరించారు. 1871లో ఇలాగే ఈ పర్వతం బద్దలై పెద్ద సంఖ్యలో కొండచరియలు విరిగిపడి సముద్రంలో కూలిపోవడంతో స్థానికంగా పెద్ద ఎత్తున వచ్చిన అలలతో దాదాపు 400మంది మరణించారు. అనేక తీరప్రాంత గ్రామాలు మునిగిపోయాయి.

## ట్రంప్‌కు 9 వేల డాలర్లు ఫైన్..



**జై భీమ్ న్యూస్ డెస్క్:**

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లిక్ పార్టీ తరపున పోటీ చేస్తున్న డొనాల్డ్ ట్రంప్ మరోసారి నోరు పారేసుకున్నారు. కోర్టు హెచ్చరించినా నోరు పారేసుకున్న ట్రంప్ కు మరోసారి భారీ ఫైన్ పడింది. ట్రంప్ లైంగికదాడి చేశారని మహిళా జర్నలిస్ట్ ఇ. జీన్ కెరోల్ గతంలో కోర్టులో కేసు వేయగా.. ఈ కేసులో చాలామంది సాక్షుల నోటిని మూయించేందుకు ట్రంప్ డబ్బులు ఇచ్చారనే అభియోగాలు ఉన్నాయి. ఈ కేసుకు సంబంధించి నోరు మెదపొద్దని, మీడియా ఎదుట వ్యాఖ్యలు చేయొద్దని గతంలో న్యూయార్క్ కోర్టు ఆదేశాలు జారీ చేసినా వాటిని పట్టించుకోకుండా ట్రంప్ తన సొంత సోషల్ మీడియా వేదిక 'ట్రూత్ సోషల్'లో ఈ కేసులో సాక్షులుగా ఉన్న వారిపై వివిధ కామెంట్లు పెట్టారు. ఈ వివరాలన్నింటితో 10 అభియోగాలు ట్రంప్‌పై నమోదు చేయగా, వాటిలో 9 కోర్టు విచారణలో నిజమేనని రుజువయ్యాయి. ట్రంప్‌పై రూ.7.50 లక్షల (9000 యూఎస్ డాలర్లు) జరిమానా విధిస్తూ న్యూయార్క్ కోర్టు తీర్పు ఇచ్చింది. తన వ్యవహార శైలిని మార్చుకోకుంటే, ఇదే విధంగా కోర్టు ధిక్కారాన్ని కొనసాగిస్తే జైలుశిక్ష కూడా విధిస్తామని న్యూయార్క్ కోర్టు వార్నింగ్ ఇచ్చింది.

## లండన్ వీధుల్లో కత్తితో వ్యక్తి స్వైర విహారం

**జై భీమ్ న్యూస్ డెస్క్:**

కత్తి పట్టుకుని ఒక వ్యక్తి తూర్పు లండన్ వీధుల్లో స్వైర విహారం చేస్తూ పలువురిని గాయపరిచాడని, ఈ దాడిలో 13ఏళ్ల బాలుడు మరణించాడని పోలీసులు తెలిపారు. గాయపడిన వారిలో ఇద్దరు పోలీసులు, ఇద్దరు పౌరులు వున్నారు. సమురారు తరహాలోని కత్తిని పట్టుకుని దాడి చేసిన ఆ వ్యక్తి (36)ని అదుపు లోకి తీసుకున్నట్లు పోలీసులు చెప్పారు. ఇది తీవ్రవా దానికి సంబంధించిన ఘటనగా తాము భావించడం లేదన్నారు. గాయపడిన వారందరినీ ఆస్పత్రికి తీసుకె ళ్లామని వారు చికిత్స పొందుతున్నారని చెప్పారు. దేవుడిని నమ్ముతారా? అంటూ ఆ వ్యక్తి గట్టిగా అరు స్తూ ఇళ్ళ దగ్గరకు వచ్చి దాడికి ప్రయత్నిం చాడని, అప్పుడు తాను ఒక కిటికీ వెనక దాక్కున్నానని ఒక మహిళ తెలిపారు. ఏం జరుగుతోందో అర్థం కాలేదన్నారు.

## ఇండోర్ మరో సూరత్‌గా మారడం వెనుక బిజెపి బ్లాక్‌మెయిలింగ్



**జై భీమ్ న్యూస్ డెస్క్:**

ఇండోర్ మరో సూరత్‌గా మారడం వెనుక బిజెపి బ్లాక్‌మెయిలింగ్ రాజకీయాలు ప్రధాన భూమిక వహించాయని తాజాగా వెలుగులోకి వచ్చిన అంశాలు తెలియజేస్తున్నాయి. లోక్‌సభ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన అక్షరు బామ్ సోమవారం పోటీ నుండి తప్పుకుని, ఆ వెంటనే బిజెపిలో చేరడం చాలా మందిని ఆశ్చర్యానికి గురి చేసింది. అక్షరు బామ్ ఎదుర్కొంటున్న 17ఏళ్ళనాటి నాటి క్రిమినల్ కేసుపై ఇండోర్ జిల్లా కోర్టులో ఇప్పటివరకు 61 సార్లు విచారణ జరిగింది. .కేసు దాదాపు ముగింపుకొస్తున్న తరుణంలో బిజెపి ప్రభుత్వం కొత్తగా హత్యాయత్నం అభియోగాన్ని దానికి జోడించింది. ఇండోర్ లోక్‌సభ స్థానానికి కాంగ్రెస్ తరపున నామినేషన్ వేసిన రోజునే ఈ అభియోగాన్ని సెషన్స్ కోర్టు ఆ నేరాభియోగాన్ని జోడించింది. దీంతో ఆయన భయపడిపోయి బిజెపి బ్లాక్‌మెయిలింగ్ ఎత్తుగడలకు తలొగ్గినట్లు వరుసగా చోటుచేసుకున్న పరిణామాలు తెలియజేస్తున్నాయి.. కాంగ్రెస్ పార్టీ బేకప్ అభ్యర్థిగా మోతీ సింగ్ వేసిన నామినేషన్‌ను సాంకేతిక కారణాలతో తిరస్కరించారు. అక్షరు కాంతిని ఉపసంహరించుకున్న నేపథ్యంలో సింగ్ తన నామినేషన్‌ను ఆమోదించాల్సిందిగా ఇండోర్ హైకోర్టుకు వెళ్ళారు. కానీ మంగళవారం ఆయన పిటిషన్‌ను తోసిపుచ్చారు. అక్షరు బామ్‌తోపాటు మరో8మంది అభ్యర్థులు నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. మే 13న ఇక్కడ ఎన్నికలు జరగనున్నాయి. బరిలో 13మంది మిగిలారు. బిజెపికి గట్టి పట్టు వున్న ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థులు పోటీలో లేకపోవడం ఇదే మొదటిసారి. అక్షరు కాంతిని బెదిరించి మరీ వారి పార్టీలోకి లాక్కున్నారని మధ్య ప్రదేశ్ కాంగ్రెస్ నేతలు విమర్శించారు. ఎంఎల్‌ఎలను కొనుగోలు చేయడానికి ముందుగా, వారిని బెదిరించి, నామినేషన్లు ఉపసంహరించుకునేలా చేస్తున్నారని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జితూ పట్వారి విమర్శించారు. కాంతిపై ఒత్తిడి తెచ్చేందుకే ఏళ్ళ నాటి పాత కేసును నవరిస్తూ మార్పులు తీసుకువచ్చారన్నారు.

## రఫాపై దాడికి రంకెలేస్తున్న నెతన్యాహు

**జై భీమ్ న్యూస్ డెస్క్:**

గత ఏడు మాసాలుగా 34వేలమందికిపైగా పాలస్తీనీయులను ఊచకోత కోసిన నర రూప రాక్షసుడు నెతన్యాహు రక్తదాహం ఇంకా తీరలేదు. వందల వేల సంఖ్యలో పాలస్తీనియన్లు తల దాచుకున్న రఫా నగరంపై ఇప్పటికే వైమానిక దాడులతో విరుచుకుపడుతున్న నెతన్యాహు ఇప్పుడు భూతల దాడులకు రంకెలు వేస్తున్నారు. పాలస్తీనీయులపై మారణకాండను ఆపాలని అమెరికాతో సహా ప్రపంచ వ్యాపితంగా విద్యార్థులు, ప్రొఫెసర్లు, ఉపాధ్యాయేతర సిబ్బంది కేంపస్‌లలో గుడారాలు వేసుకుని ఆందోళన చేస్తుంటే, వాటిని లెక్కచేయకుండా రఫాను నెత్తుటేరుల్లో ముంచేందుకు నెతన్యాహు బరితెగిస్తున్నారు. రఫాపై భూతల దాడులకు దిగొద్దని మిత్రపక్షమైన అమెరికా పైకి చెబుతూ, లోపలి నుంచి దాడికి అవసరమైన నిదులు, ఆయుధాలను అందిస్తున్నది. ఇంకో వైపు గాజాలో కాల్పుల విరమణ ఒప్పందం కోసం ఇరు పక్షాల మధ్య చర్చలు జరుపుతున్నాయి. అయితే చర్చలు చర్చలే, దాడులు దాడులేననే నెతన్యాహు అంటున్నారు. బందీల కుటుంబాలతో జరిగిన సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేసినట్లు ఆయన కార్యాలయం ఒక ప్రకటన చేసింది. రఫా నగరంలో పది లక్షల మందికి పైగా ప్రజలు తల దాచుకున్నారు.

## భారత్ సూపర్ పవర్ కలలు కంటుంటే.. మనం అడుక్కుంటున్నాం

**జై భీమ్ న్యూస్ డెస్క్:**

పాకిస్థాన్‌లోని అతివాద ఇస్లామిక్ నాయకుడు మౌలానా ఫజ్లుర్ రెహ్మాన్ సోమవారం జాతీయ అసెంబ్లీలో ప్రసంగిస్తూ భారత్ అభివృద్ధి చెందుతున్న తీరును కొనియాడారు.పరోక్షంగా భారత్‌ను ప్రస్తావిస్తూ "పొరుగు దేశంతో మనల్ని పోల్చుకోండి. రెండూ ఒకే రోజు స్వాతంత్ర్యం పొందాయి. నేడు వారు సూపర్ పవర్ కావాలని కలలు కంటున్నారు. మనమేమో దివాలా తీయకుండా ఉంటే చాలని ప్రయత్నిస్తున్నాం" అని పాక్ ఆర్థిక పరిస్థితిపై వ్యాఖ్యానించారు. తమ దేశం దివాలా తీయకుండా ఉండేందుకు అంతర్జాతీయ ద్రవ్య నిధి(ఐ.ఎం.ఎఫ్. )ని వేడుకుంటోందన్నారు. పాకిస్థాన్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ సైతం గతంలో ఇదే విధంగా భారత్ అభివృద్ధిని కొనియాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పాక్‌కు మరో 1.1 బిలియన్ డాలర్ల రుణాన్ని ఇచ్చేందుకు ఐంఎంఎఫ్ ఎగ్జిక్యూటివ్ బోర్డు మంగళవారం ఆమోదముద్ర వేసింది. 3 బిలియన్ డాలర్ల ప్యాకేజీపై పాకిస్థాన్, ఐఎంఎఫ్ మధ్య జరిగిన ఒప్పందం ఈ నెలతో ముగియనుంది. ఈ క్రమంలోనే చివరి విడతగా రుణాన్ని మంజూరు చేసేందుకు అంగీకారం లభించింది.

## ముస్లింలకు మాత్రమే పిల్లలుంటారా..?

**జై భీమ్ న్యూస్ డెస్క్:**

ముస్లింలకు మాత్రమే పిల్లలు ఉంటారా..? అని ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కాంగ్రెస్ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే ప్రశ్నించారు. ముస్లింలపై ప్రధాని మోడీ చేస్తున్న 'అధిక సంతానం', 'చొరబాటుదారులు' వంటి ఆరోపణలను ఖర్గే తిప్పికొట్టారు. 'మేం మెజార్టీ దిశగా వెళుతున్నాం. ఈ కారణం చేతనే మోడీ ఎప్పుడూ మంగళసూత్రాలు, ముస్లింల గురించి మాట్లాడుతున్నారు. మేం (కాంగ్రెస్) మీ సొమ్మును దొంగలించి ఎక్కువ మంది పిల్లలు ఉన్న వారికి (ముస్లింలకు) ఇచ్చేస్తామని మోడీ ఆరోపిస్తున్నారు. పేదలకు ఎక్కువ మంది పిల్లలు ఉంటారు. ముస్లింలకే ఎక్కువ మంది పిల్లలు ఉంటారా? నాకు ఐదుగురు పిల్లలు' అని ఖర్గే చెప్పారు. మంగళవారం ఛత్తీస్‌గఢ్‌లోని జంజ్గిర్-చంపా జిల్లాలో ఖర్గే ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. 'మోడీ ముస్లింలనే ఎందుకు లక్ష్యంగా చేసుకుంటున్నారు? వారు కూడా ఈ దేశంలో భాగమే. ఈ దేశాన్ని విచ్ఛిన్నం చేయవద్దు' అని ఖర్గే చెప్పారు. 55 ఏండ్ల పాటు దేశాన్ని కాంగ్రెస్ పరిపాలించిందని, ఏ ఒక్కరి మంగళసూత్రాన్ని దోచుకోలేదని ఖర్గే గుర్తు చేశారు. 'మేం బలవంతంగా పన్నులు వసూలు చేయలేదు. ప్రజల్ని జైల్లో పెట్టడానికి ఈడీ, సీబీఐలను దుర్వినియోగం చేయలేదు. సోనియా



గాంధీ ఎంతో ధైర్యంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చారు. అలాగే ఆహార భద్రత చట్టం కూడా తెచ్చాం. బీజేపీ ఇలాంటివి ఏమైనా చేసిందా?' అని ఖర్గే ప్రశ్నించారు.మాజీ ప్రధానులు నెహ్రూ, ఇందిరా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి, రాజీవ్‌గాంధీలతో మోడీని పోల్చలేమని ఖర్గే అన్నారు. 'వారు దేశానికి ఉక్కు ఫ్యాక్టరీలు, బొగ్గు గనులు, డ్యామ్‌లు, ప్రభుత్వ సంస్థలు తీసుకొచ్చారు. మోడీ ఏమీ చేశారు.. జస్ట్ జుమ్లాస్' అని ఖర్గే విమర్శించారు.

## వారానికి 24 గంటలే పని

**జై భీమ్ న్యూస్ డెస్క్:**

కెనడాలో చదువుకుంటున్న భారత్ సహా అంతర్జాతీయ విద్యార్థులు సెప్టెంబరు నెల నుంచి విద్యాసంస్థ ప్రాంగణం వెలుపల వారానికి 24 గంటలు మాత్రమే పనిచేసుకునేందుకు వీలు కల్పించే కొత్త నిబంధన ఒకటి మంగళవారం నుంచి అమల్లోకి వచ్చింది. "విద్యాసంస్థ ప్రాంగణం వెలుపల 20 గంటలకుపైగా పని చేసుకునే ప్రస్తుత తాత్కాలిక విధానం ఏప్రిల్ 30తో ముగుస్తుంది. దాన్ని పొడిగించడానికి బదులు వారానికి 24 గంటలకు పరిమితం చేస్తున్నాం" అని కెనడా వలసలు, శరణార్థులు, పౌరసత్వ వ్యవహారాల శాఖ మంత్రి మార్క్ మిల్లర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కెనడాకు వచ్చే అంతర్జాతీయ విద్యార్థులకు వారానికి 20 గంటలు పని చేసుకునే అవకాశం ఉండేది. కొవిడ్ -19 మహమ్మారి విజృంభణ సమయంలో దేశంలో నెలకొన్న కార్మికుల కొరతను పరిష్కరించేందుకు ట్రూడో ప్రభుత్వం నిబంధనలు సడలించింది. వారానికి గరిష్ఠంగా 40 గంటలు పని చేసుకొనే వీలు కల్పించింది. ఈ వెసులుబాటు ఏప్రిల్-2024తో ముగిసింది. కొత్త పని గంటల విధానం మాత్రం సెప్టెంబరు నుంచి అమల్లోకి వస్తుంది. విదేశీ విద్య కోసం చూసే భారత యువతకు కెనడా ప్రధాన గమ్యస్థానంగా ఉంటోంది. 2022లో కెనడా ప్రభుత్వ గణాంకాల ప్రకారం..ఆ దేశంలో 3,19,130 మంది భారతీయ విద్యార్థులు ఉన్నారు. వారానికి 28 గంటల కంటే ఎక్కువ పనిచేసే విదేశీ విద్యార్థులు.. చదువులో వెనకబడిపోతున్నట్లు అమెరికా, కెనడాలో ఇటీవల నిర్వహించిన అధ్యయనాల్లో తేలినట్లు జస్టిన్ ట్రూడో ప్రభుత్వం పేర్కొంది. అంతేకాకుండా వారానికి 24 గంటల కంటే ఎక్కువ సమయం పనిచేసే విద్యార్థులు చదువును మధ్యలోనే ఆపివేసే అవకాశాలు ఉన్నాయని పేర్కొంది.

## కోటాలో మరో నీట్ విద్యార్థి ఆత్మహత్య!

**జై భీమ్ న్యూస్ డెస్క్:**

దేశంలో పోటీ పరీక్షలకు కేంద్రంగా మారిన కోటా (రాజస్థాన్) నగరంలో.. పరీక్షల ఒత్తిడి మరో విద్యార్థిని బలితీసుకుంది. సారీ నాన్నా.. అంటూ ఆ విద్యార్థి సూసైడ్ లేఖ రాసి మంగళవారం ఉరివేసుకుని మరణించాడు. మఅతుడిని పోలీసులు భరత్ కుమార్ రాజ్‌పుత్‌గా గుర్తించారు. ఇది గత 48 గంటల్లో వెలుగు చూసిన రెండో ఆత్మహత్య కేసు కావడంతో స్థానికంగా కలకలం రేగుతోంది. భరత్ కుమార్ రాజ్‌పుత్ కొంతకాలంగా నీట్ పరీక్ష కోసం సన్నద్ధమవుతున్నాడు. ఇప్పటికే అతడు రెండు సార్లు నీట్‌కు హాజరయ్యాడు. తన బంధువు రోహిత్‌తో కలిసి హాస్టల్ గదిలో ఉంటున్నాడు. కాగా, మే 5న మరోసారి అతడు పరీక్షకు హాజరు కావాల్సి ఉంది. ఇదిలా ఉంటే మంగళవారం ఉదయం 10.30 సమయంలో రోహిత్ ఏదో పనిమీద బయటకు వెళ్లగా భరత్ ఆత్మహత్య చేసుకున్నాడు. మరో గంట తరువాత తిరిగొచ్చిన రోహిత్‌కు తన గదికి లోపలి నుంచి గడియపెట్టి ఉండటం గమనించాడు. కిటిలోకి తొంగి చూడగా భరత్ ఫ్యానుకు ఉరివేసుకుని కనిపించాడు. విషయం తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆత్మహత్యకు ముునుపు భరత్ ఓ సూసైడ్ నోట్ కూడా రాసినట్టు తెలిపారు. "సారీ నాన్నా, ఈ ఏడాదీ నేను సక్సెస్ కాలేకపోయాను" అని భరత్ లేఖలో పేర్కొన్నాడు.


## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్..

**జై భీమ్ న్యూస్ డెస్క్:**

లోక్‌సభ ఎన్నికల వేళ ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం మరోసారి కాల్పులతో దద్దరిల్లింది. కాంకేర్, నారాయణ్ పుర్ జిల్లాల సరిహద్దుల్లో మంగళవారం మావోయిస్టులు, భద్రతా సిబ్బంది మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో 9 మంది నక్సల్స్ హతమయ్యారు. 15 రోజుల వ్యవధిలో ఈ ప్రాంతంలో భారీ ఎన్‌కౌంటర్ జరగడం ఇది రెండోసారి. మహారాష్ట్ర సరిహద్దుకు సమీపంలోని తెక్‌మేట అటవీ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు నక్కినట్లు పోలీసులకు నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. దీంతో స్పెషల్ టాస్క్ ఫోర్స్, డీఆర్‌జీ దళాలు సంయుక్తంగా యాంటీ నక్సల్ ఆపరేషన్ చేపట్టాయి. సోమవారం రాత్రి నుంచే గాలింపు చేపట్టి.. మంగళవారం ఉదయం నక్సల్స్ ఉన్న ప్రాంతానికి చేరుకున్నాయి. వీరిని చూసిన మావోయిస్టులు కాల్పులు జరిపారు. దీంతో ఎదురు కాల్పులు జరిపిన భద్రతా దళాలు తొమ్మిది మందిని మట్టుబెట్టాయి. వీరిలో ముగ్గురు మహిళలు ఉన్నారు. మరికొందరు నక్సల్స్ పరారయ్యారు.

ఈ కాల్పుల్లో భద్రతా సిబ్బందికి ఎలాంటి గాయాలు కాలేదని బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ వెల్లడించారు. ఘటనాస్థలం నుంచి ఏకే 47 తుపాకీ, పెద్ద ఎత్తున ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ఆపరేషన్ కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు. ఇటీవల కాంకేర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలిన విషయం తెలిసిందే. ఇక్కడ కాల్పుల్లో 29 మంది మరణించారు. వీరిలో ఉత్తర బస్తర్ డివిజన్ కమిటీకి చెందిన అగ్ర నాయకులు ఉన్నారు. తాజా ఘటనతో కలిపి ఈ ఏడాది ఇప్పటివరకు బస్తర్ అడవుల్లో దాదాపు 90 మంది నక్సల్స్‌ను భద్రతా సిబ్బంది హతమార్చారు.

## ఫ్యాన్స్‌ని ఊరిస్తున్న మరో అప్‌డేట్!



**జై భీమ్ న్యూస్, సినిమా :**

హరిహర వీరమల్లు సినిమాకు మొదట్లో ఎంత హైప్ వచ్చిందో అంతే వేగంగా అంచనాలను ఈ సినిమా తగ్గించేసుకుంది. సినిమా దర్శకుడు క్రిష్ ఎలాగైనా ఈ సినిమాను పాన్ ఇండియా రేంజ్ లో క్లిక్కయ్యేలా చేయాలని చాలా గట్టిగానే ప్రయత్నాలు చేశాడు. కానీ షూటింగ్ మాత్రం చాలాసార్లు వాయిదా పడుతూ వస్తోంది.ఒకవైపు పవన్ కళ్యాణ్ రాజకీయాలతో బాగా బిజీగా ఉండడం అలాగే స్క్రిప్ట్ విషయంలో కూడా హఠాత్తుగా మార్పులు చేయడం వలన ఈ సినిమాకు చాలా సార్లు బ్రేకులు పడ్డాయి. ఒకానొక టైంలో మూవీ ఆగిపోయిందని డైరెక్టర్ క్రిష్ చేతులెత్తేశాడని వార్తలు వచ్చాయి. కానీ ఎన్ని ఇబ్బందులు వచ్చినా కూడా నిర్మాత రత్నం మాత్రం అసలు ఈ మూవీని వదలడం లేదు. కచ్చితంగా సినిమాను గ్రాండ్ గా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలి అని ఇప్పటికీ ప్రయత్నం చేస్తూ ఉన్నాడు.ఇక పవన్ కళ్యాణ్కళ్యాణ్ ఎన్నికల తరువాత ఈ సినిమాపై ఫుల్ ఫోకస్ పెట్టే అవకాశం ఉంది.అసలు ఎవరు ఈ సినిమా గురించి మర్చిపోకుండా చేయాలి అని నిర్మాత సోషల్ మీడియాలో ఏదో ఒక విధంగా ఈ మూవీ గురించి హడావుడి చేస్తూనే ఉన్నారు. ఇక డైరెక్టర్ ఈ సినిమా నుంచి తప్పుకున్నారా అనే సందేహాలు అయితే చాలాసార్లు వినిపించాయి. ఎందుకంటే అతను హఠాత్తుగా హీరోయిన్ అనుష్కతో కొత్త సినిమా స్టార్ట్ చేయడంతో హరిహర వీరమల్లు సినిమా మరో డైరెక్టర్ చేతిలోకి వెళ్లిపోతుందేమో అనే విధంగా గాసిప్స్ వినిపంచాయి.అయితే ఇందులో ఏమాత్రం నిజం లేదని నిర్మాత రత్నం అప్పట్లోనే ఒక క్లారిటీ ఇచ్చాడు.

## అక్కడ కూడా సూపర్ బిజినెస్?



**జై భీమ్ న్యూస్, సినిమా :**


స్టార్ డైరెక్టర్ సుకుమార్ అల్లు అర్జున్ తో చేస్తున్న పుష్ప 2 సినిమాకు సంబంధించిన బిజినెస్ డీల్స్ చాలా వరకు క్లోజ్ అయ్యాయి.ఇక ఓవర్సీస్ లో కూడా పుష్ప 2 సినిమాకు ఏ స్థాయిలో క్రేజ్ ఉందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. పుష్ప పార్ట్ 1 నష్టాల పాలు చేసినా కూడా పుష్ప 2 సినిమాకు నార్త్ అమెరికాలో కూడా మంచి డీల్ సెట్ అయినట్లుగా తెలుస్తోంది. బన్నీ కెరీర్ లోనే అత్యధిక స్థాయిలో బిజినెస్ చేస్తున్న సినిమాగా పుష్ప సెకండ్ పార్ట్ రికార్డులు క్రియేట్ చేస్తోంది.ఇక నార్త్ అమెరికాలో కూడా ఊహించని స్థాయిలో ఈ సినిమాకు మంచి డీల్ సెట్ అయినట్లు సమాచారం తెలుస్తుంది. ప్రత్యాంగిరా సినిమాస్ అనే డిస్ట్రిబ్యూషన్ సంస్థ పుష్ప 2 సినిమా నార్త్ అమెరికా రైట్స్ సొంతం చేసుకుంది. రీసెంట్ గా ఈ సంస్థ టిల్లు స్క్వేర్ సినిమా నార్త్ అమెరికా హక్కులను సొంతం చేసుకుని భారీ లాభాలు పొందింది. ఇక ఇప్పుడు అల్లు అర్జున్ బిగ్ బడ్జెట్ సినిమాను కూడా సొంతం చేసుకోవడంతో ఆ సంస్థ పేరు ఇప్పుడు హాట్ టాపిక్ గా మారిపోయింది. నార్త్ అమెరికాలో పుష్ప ది రూల్ సినిమాను చాలా గ్రాండ్ గా విడుదల చేయాలని ఆ సంస్థ ప్రయత్నాలు చేయనున్నట్లు సమాచారం తెలుస్తుంది. ఇక పుష్ప సెకండ్ పార్ట్ కు సంబంధించిన మొదటి సాంగ్ కూడా అతి త్వరలోనే విడుదల కాబోతోంది. రీసెంట్ గా ఒక ప్రోమోని కూడా విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ ప్రోమోకి నెగటివ్ టాక్ వచ్చింది. కానీ పూర్తి పాట విడుదల అయితే గాని ఎలా ఉంటుందో చెప్పలేం. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ దేవిశ్రీప్రసాద్ ఈ సినిమాకు మ్యూజిక్ అందిస్తున్నాడు. ఇక సినిమాలో రష్మిక మందన్న హీరోయిన్ గా నటిస్తుండగా ఫాహాద్ ఫాసిల్ పవర్ ఫుల్ విలన్ గా కనిపించబోతున్నాడు.

## మెప్పించే యాక్షన్ ఎంటర్‌టైనర్

**జై భీమ్ న్యూస్, సినిమా :**

మెప్పించే యాక్షన్ ఎంటర్‌టైనర్"బేబి" వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత హీరో ఆనంద్ దేవరకొండ ప్రేక్షకుల ముందుకొస్తున్న సినిమా "గం..గం..గణేశా". ఈ సినిమాను హై-లైఫ్ ఎంటర్ టైన్‌మెంట్ పతాకంపై కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మిస్తున్నారు. ఉదరు శెట్టి ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఆనంద్ దేవరకొండ తన కెరీర్‌లో చేస్తున్న ఫస్ట్ యాక్షన్ మూవీ ఇది కావడం విశేషం. ఈ సినిమా రిలీజ్ డేట్‌ను అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు మేకర్స్. ఈనెల 31న సినిమాను గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొస్తున్నట్లు వెల్లడించారు. రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ సందర్భంగా రిలీజ్ చేసిన పోస్టర్ ఆసక్తికరంగా ఉంది. సరికొత్త కంటెంట్‌తో ఈ సమ్మర్‌లో అన్ని వర్గాల ఆడియెన్స్‌ను ఈ సినిమా ఎంటర్‌టైన్ చేయనుందని, ఈ సమ్మర్‌లో మరో బ్లాక్‌బస్టర్ మూవీ అవుతుందనే నమ్మకాన్ని మేకర్స్ వ్యక్తం చేశారు. ఆనంద్ దేవరకొండ, ప్రగతి శ్రీవాస్తవ, కరిష్మా, వెన్నెల కిషోర్, జబర్దస్త్ ఇమాన్యూయల్ తదితరులు నటిస్తున్నారు.

# నాకు గుర్తింపు రాలేదు



**జై భీమ్ న్యూస్, సినిమా :**

టాలీవుడ్ సినీ ప్రేక్షకులకు ఇలియానా గురించి కొత్తగా పరిచయం అక్కర్లేదు. దేవదాస్ అనే సినిమాతో హీరోయిన్గా ఇండస్ట్రీలో అడుగుపెట్టిన ఈ ముద్దుగుమ్మ.. అతి తక్కువ సమయంలోనే తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకుంది. సన్నజాజి లాంటి తన నడుమువు అందాలతో తెలుగు ప్రేక్షకులందరికీ కూడా ఫిదా చేసేసింది. తన కొంటె చూపులతో ఎంతోమంది మనసులను కొల్లగొట్టింది ఈ ముద్దుగుమ్మ. తక్కువ సమయంలోనే స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్సులు దక్కించుకొని ఎన్నో సూపర్ హిట్లను ఖాతాలో వేసుకుంది. ఇండస్ట్రీలో దాదాపు దశాబ్ద కాలం పాటు స్టార్ హీరోయిన్గా హవా నడిపించింది. కానీ ఆ తర్వాత కాలంలో మాత్రం ఈ అమ్మడికి ఒక్కసారిగా అవకాశాలు తగ్గిపోయాయి. దీంతో బాలీవుడ్‌లో పాగా వేయాలని అనుకుంది. అక్కడ అవకాశాలు తలుపు తట్టాయి. కానీ ఎందుకో అక్కడ అదృష్టం కలిసి రాలేదు. దీంతో అమర్ అక్బర్ ఆంటోనీ సినిమాతో తెలుగులోకి మళ్ళీ రీఎంట్రీ ఇచ్చిన ప్రేక్షకుల నుంచి మాత్రం ఆదరణ కరువైంది. ఎందుకంటే సన్నజాజిలా ఉన్న ఈ ముద్దుగుమ్మ.. బొండు మల్లెల మారింది. దీంతో బొద్దుగా మారిన ఇలియానాను ఆదరించలేకపోయారు తెలుగు ప్రేక్షకులు. ఇక తర్వాత లవ్ బ్రేకప్ తో డిప్రెషన్ లోకి వెళ్లిపోవడం.. పెళ్లి కాకుండానే బిడ్డకు జన్మనివ్వడం ఇలా తరచూ వార్తల్లోనే నిలుస్తూ వస్తుంది వచ్చింది ఇలియానా. ఇటీవలే తన కెరీర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఇండస్ట్రీలో తనకు రావలసిన గుర్తింపు రాలేదని.. అందుకు కారణం కూడా తెలియదు అంటూ హీరోయిన్ ఇలియానా అన్నారు.

# నా ఇష్టం అంటున్న మలయాళ బ్యూటీ...!

**జై భీమ్ న్యూస్, సినిమా :**

ప్రముఖ సినిమాటోగ్రాఫర్ కె.యు. మోహనన్ కుమార్తె మాళవికమోహనన్. మలయాళ చిత్రం 'పట్టం పోలే' (2013)తో తెరంగేట్రం చేశారు. విక్రమ్‌తో కలిసి నటించిన పాన్ ఇండియా చిత్రమే 'తంగలాన్. 'పేట', 'మాస్టర్', 'మారన్' వంటి డబ్బింగ్ చిత్రాలతో టాలీవుడ్ ఆడియన్స్‌ను పలకరించిన ఆమె నేరుగా తెలుగులో నటిస్తున్న చిత్రం 'రాజాసాబ్'. ప్రభాస్ హీరోగా దర్శకుడు మారుతి తెరకెక్కిస్తున్నారు. నటనకు కాస్త బ్రేక్ ఇచ్చి, సోషల్ మీడియా వేదికగా అభిమానులతో ముచ్చటించాలని ప్లాన్ చేసుకుంటున్న నటి మాళవిక మోహనన్. ఆ తర్వాత తమిళంలో పలు చిత్రాల్లో నటించింది. ప్రస్తుతం తంగలాన్‌లో నటిస్తుంది. ఎప్పటికప్పుడు హాట్ హాట్ లుక్స్‌తో నెటిజన్లను కట్టిపడేస్తుంటుంది. మాళవిక మోహనన్ ప్రస్తుతం తెలుగులో ప్రభాస్-మారుతి కాంబోలో వస్తున్న హార్రర్ కామెడీ ప్రాజెక్ట్ రాజాసాబ్‌లో ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది.సోషల్ మీడియా వేదికగా నెటిజన్స్ అడిగిన ప్రశ్నలకు తనదైన స్టైల్లో ఆన్సర్ ఇచ్చింది. తాజాగా ఈ భామ అస్క్ మాళవిక సెషన్‌లో పాల్గొంది. ఈ సందర్భంగా ఫాలోవర్లు, అభిమా నులు



అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమి చ్చింది. మీకు ఎలాం టి డ్రీమ్ రోల్‌లో నటించాలని ఉం దని ఓ నెటిజన్ అడిగాడు. దీనికి మాళవిక స్పందిస్తూ.. నేను గ్యాంగ్ స్టర్ పాత్రలో నటించాల నుకుంటున్నా. ఓ యువతిని కూల్ గ్యాంగ్‌స్టర్ పాత్రలో చూడటం ఆసక్తికరంగా ఉంటుంది. నిజమేనా..? ఇప్పుడు నేను యాక్షన్ సీక్వెన్సుల్లో ప్రత్యేకంగా శిక్షణ కూడా తీసుకున్నా.

# బ్రహ్మచారి రిలీజ్‌కి రెడీ



**జై భీమ్ న్యూస్, సినిమా :**

బ్రహ్మచారి రిలీజ్‌కి రెడీఅద్వితీయ ఎంటర్‌టైనర్స్ బ్యానర్‌పై రాంభూపాల్ రెడ్డి నిర్మాతగా నర్సింగ్‌ని దర్శకుడిగా పరిచయం చేస్తూ తెరకెక్కిస్తున్న చిత్రం 'బ్రహ్మచారి'. ఏఎన్నార్, కమల్ హాసన్ లాంటి మహామహులు నటించిన 'బ్రహ్మచారి' టైటిల్‌తో వచ్చిన సినిమాలు బాగా సక్సెస్ అయినట్లే తెలంగాణ యాసలో వస్తున్న పర్‌ఫెక్ట్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా రూపొందింది. యూట్యూబ్‌లో షార్ట్ ఫిల్మ్స్ చేసే మల్లేశం హీరోగా నటించిన ఈ చిత్రం ఈనెల 10న థియేటర్లలో విడుదల కానుంది.

ఈ సందర్భంగా చిత్ర యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించింది. ప్రసాద్ ల్యాబ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో దర్శకుల సంఘం అధ్యక్షుడు వీర్‌శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొని చిత్ర యూనిట్‌కు విషెస్ తెలియజేశారు.

నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ, తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణ గౌడ్, సీనియర్ డైరెక్టర్ చంద్ర మహేశ్ తదితరులు పాల్గొని చిత్ర విజయాన్ని ఆకాంక్షించారు. హీరో గుంట మల్లేశం మాట్లాడుతూ, 'నేను ఒగ్గుకథ కళాకారుణ్ణి. అలాంటి నన్ను నర్సింగ్ ఆర్టిస్ట్ చేశాడు.

ఇలాంటి మంచి కామెడీ సినిమాలో నటించే అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు ధన్యవాదాలు. ఈనెల 10న విడుదలయ్యే ఈ సినిమా ఎలా ఉంటుందో చెప్పేందుకు ఇదొక శాంపిల్ మాత్రమే. మా సినిమా టీమ్‌ను ఆశీర్వదించాల్సిందిగా ప్రేక్షకులందరినీ కోరుతున్నా' అని అన్నారు. 'ఈ సినిమా తీయడానికి కథ చెప్పేటప్పుడు చాలా నేచురల్‌గా అనిపించింది.

ఊళ్లో రచ్చబండ వద్ద మాట్లాడుకునేలా ఉంది. సినిమా తీశాక చాలా అద్భుతంగా వచ్చింది. ఈ చిత్రాన్ని నాలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తున్నాం. ఈ సినిమా మంచి హిట్ అయితే మరిన్ని సినిమాలు తీసే ప్రోత్సాహం లభిస్తుంది. ప్రేక్షకులంతా ఈ సినిమాను హిట్ చేయాలని కోరుతున్నా' అని నిర్మాత రాంభూపాల్ రెడ్డి చెప్పారు.

# ఉబెర్ కప్ చివరి లీగ్‌లో భారత మహిళల ఓటమి



**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**
ఉబెర్ కప్ చివరి లీగ్ మ్యాచ్‌లో భారత మహిళల జట్టు ఆతిథ్య చైనా చేతిలో ఓటమిపాలైంది. ఇప్పటికే రెండు వరుస విజయాలతో క్వార్టర్స్‌కు చేరిన మహిళల జట్టు మంగళవారం జరిగిన గ్రూప్-ఎ చివరి లీగ్ మ్యాచ్‌లో చైనా చేతిలో 5-0తో చిత్తుగా ఓడింది. తొలి సింగిల్స్‌లో ఈషారాణి 12-21, 10-21తో టాప్‌సీడ్ చెన్ యుఫీ చేతిలో కేవలం 33 నిమిషాల్లోనే పరాజయాన్ని చవిచూసింది. మహిళల డబుల్స్‌లో ప్రియా-స్మృతి 13-21, 12-21తో, మూడో సింగిల్స్‌లో అన్మోల్ 9-21, 1-4తో వెనుకబడి ఉన్న దశలో గాయంతో మ్యాచ్‌ను వైదొలిగింది. రెండో డబుల్స్‌లో మ్యాచ్‌లో సిమ్రన్-రితిక 9-21, 10-21తో లీ-షెంగ్-టాన్ నింగ్ చేతిలో ఓటమిపాలవ్వగా.. చివరి సింగిల్స్ మ్యాచ్‌లో తాన్వీ శర్మ 7-21, 16-21తో వాంగ్ ఝి చేతిలో ఓడింది. దీంతో భారత్ గ్రూప్-ఎ నుంచి 2వ స్థానంలో నిలిచి క్వార్టర్‌ఫైనల్లోకి ప్రవేశించింది. ఇక థామస్‌కప్‌లో పురుషుల జట్టు గ్రూప్-సిలో మూడో, చివరి లీగ్‌లో పటిష్ట ఇండోనేషియాతో బుధవారం(మే 1న) తలపడనుంది.

# కెప్టెన్‌గా రోహిత్ శర్మ

**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**



టి20 ప్రపంచకప్‌కు జట్టును ప్రకటించిన బిసిసిఐ
వెస్టిండీస్-అమెరికా వేదికగా జూన్‌లో జరగనున్న ఐసిసి టి20 ప్రపంచ కప్‌కు భారత జట్టు సిద్ధమైంది. భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు(బిసిసిఐ) 15మంది ఆటగాళ్లతో కూడిన జట్టుతోపాటు మరో ముగ్గురిని రిజర్వుగా ఎంపిక చేసింది. బిసిసిఐ మంగళవారం ప్రకటించిన 15మంది ఆటగాళ్ల జాబితాలో యజ్ఞేంద్ర చాహల్, సంజు శాంసన్, రిషబ్ పంత్ చోటు దక్కించుకోగా.. మ్యాచ్ ఫినిషర్ రింకు సింగ్ రిజర్వు ఆటగాడిగా ఎంపికయ్యాడు. శివమ్ దూబె అనూహ్యంగా తుది 15మంది ఆటగాళ్ల జాబితాలో చోటు దక్కించుకోగా.. శుభ్‌మల్ గిల్ రిజర్వులోకి వెళ్లిపోయాడు. ఇక కారు యాక్సిడెంట్‌లో తీవ్రంగా గాయపడి దాదాపు రెండేళ్ల తర్వాత బ్యాట్ పటిన వికెట్ కీపర్ రిషబ్ పంత్‌కు తుది 15మంది ఆటగాళ్లలో చోటు దక్కింది. ఈ సీజన్ ఐపిఎల్‌లో ఢిల్లీ తరఫున పంత్ 8మ్యాచుల్లో 158.51 స్ట్రయిక్‌రేట్‌తో 251 పరుగులు చేసి సెలెక్టర్ల దృష్టిలో పడ్డాడు. ఇక స్పిన్నర్ల కోటాలో కుల్దీప్, చాహల్‌తోపాటు పేసర్ల విభాగంలో బుమ్రా, సిరాజ్‌తోపాటు ఆర్ష్‌దీప్‌కు చోటు దక్కింది. రాజస్తాన్ రాయల్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న సంజు శాంసన్ దుర్భేధ్యఫామ్‌లో ఉండడంతో అతడు మరోసారి జాతీయ జట్టులో చోటు దక్కించుకున్నాడు. హార్ధిక్, జడేజా, శివమ్ దూబే, అక్షర్ పటేల్ ఆల్‌రౌండర్ కోటాలో ఎంపికయ్యారు.

# నరైన్ టీమ్ మీటింగ్స్‌కి రాడు..

**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**
ప్రస్తుతం ఇండియాలో ఎక్కడ చూసినా ఇండియన్ ప్రీమియర్ లీగ్ హడావిడి కనిపిస్తుంది. ప్రేక్షకులందరూ అదిరిపోయే ఎంటర్టైన్మెంట్స్ పొందుతున్నారు. అయితే ఈ ఐపీఎల్ సీజన్లో కొన్ని టీమ్స్ అంచనాలకు మించి రాణిస్తూ ఉన్నాయి అని చెప్పాలి.అలాంటి టీమ్స్ లో అటు కోల్కతా నైట్ రైడర్స్ జట్టు కూడా ఒకటి. గత కొన్ని సీజన్స్ నుంచి కూడా కోల్కతా నైట్ రైడర్స్ జట్టుకు ఐపీఎల్ లో టైటిల్ గెలవడం అందరని ద్రాక్ష లాగే మారిపోయింది. అయితే జట్టులో ఆటగాళ్లను మార్చిన జట్టు కెప్టెన్ ని మార్చిన అదృష్టం కలిసి రావడం లేదు. కానీ ఈసారి మాత్రం ఎంతో పటిష్టంగా కనిపిస్తుంది కోల్కతా జట్టు. ఒకప్పుడు కెప్టెన్ గా కోల్కతా జట్టుకి టైటిల్ అందించిన గౌతమ్ గంభీర్ ఇక ఇప్పుడు ఆ జట్టుకు మెంటర్గా వ్యవహరిస్తున్నాడు. ఈ క్రమంలోనే గౌతమ్ గంభీర్ రాకతో ఇక కోల్కతా జట్టులో ఎంతగానో దూకుడు పెరిగిపోయింది అని చెప్పాలి. ఇక ప్రతి మ్యాచ్ లో కూడా అద్భుతమైన ప్రదర్శన చేస్తూ ఆకట్టుకుంటుంది కోల్కతా జట్టు. మరి ముఖ్యంగా అటు బౌలర్ సునీల్నరైన్ ను ఓపెనర్ గా పంపించి సాహసం చేశాడు గౌతమ్ గంభీర్. చివరికి ఈ ప్లాన్ తో సక్సెస్ అయ్యాడు. ఓపెనర్ గా బరిలోకి దిగుతున్న సునీల్నరైన్ బ్యాటింగ్ లో సృష్టిస్తున్న విధ్వంసం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇప్పటివరకు 9 మ్యాచులు ఆడిన కోల్కతా జట్టు ఆరు విజయాలతో పాయింట్స్ పట్టికలో రెండవ స్థానంలో కొనసాగుతుంది ఒకరకంగా కోల్కతా జట్టు విజయాలలో అటు ఓపెనర్లు కీలకపాత్ర వహిస్తున్నారు అని చెప్పాలి. కాక ఇలా ఈ ఐపీఎల్లో తమ జట్టు ఓపెనర్ల ప్రదర్శన పై కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.

# ఢిల్లీని కట్టడి చేసిన 'వరుణ్'

**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**
వరుసగా రెండు మ్యాచుల్లో గెలిచి జోరుమీదున్న ఢిల్లీ క్యాపిటల్స్‌కు కోల్‌కతా నైట్‌రైడర్స్ కళ్లెం వేసింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీని కేవలం 153పరుగులకే పరిమితం చేసిన కోల్‌కతా.. ఆ లక్ష్యాన్ని 16.3ఓవర్లలో కేవలం 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఢిల్లీని కట్టడి చేయడంలో వరుణ్ చక్రవర్తి(3/16) కీలకపాత్ర పోషించగా.. వైభవ్ అరోరా(2/29), హర్షిత్ రాణా(2/28) తమవంతు సహకారం అందించారు. ఇక ఛేదనలో కోల్‌కతా ఓపెనర్ సాల్ట్(68బీ 33బంతుల్లో 7ఫోర్లు, 5సిక్సర్లు) అర్ధసెంచరీతో మెరిసాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ వరుణ్ చక్రవర్తికి లభించింది. అంతకుముందు సొంత వేదికపై భారీస్కోర్ చేయడంలో ఢిల్లీ విఫలమైంది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ జట్టు కోల్‌కతా బౌలర్ల ధాటికి 20 ఓవర్లలో 9వికెట్లు కోల్పోయి 153పరుగులు



చేసింది. తొలుత పేసర్లు టాపార్డర్‌ను కూల్చగా.. మిస్టరీ వరుణ్ చక్రవర్తి(3/16) ఇక తన వంతు అన్నట్లు మిడిలార్డర్ పని పట్టాడు. అయితే.. చివర్లో స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ (35నాటౌట్) బ్యాట్ ఝుళిపించడంతో ఢిల్లీ పోరాడగలిగే స్కోర్ చేయగలిగింది. ఢిల్లీకి తొలినుంచే కష్టాలు మొదలయ్యాయి.

వైభవ్ అరోరా, స్టార్క్ నిప్పులు చెరగడంతో ఓపెనర్ పథ్వీ షా(13), చిచ్చరపిడుగు జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్(12), షారు హౌప్(7), యువకెరటం అభిషేక్ పొరెల్(18)లు డగౌట్‌కే చేరారు. ఆ తర్వాత స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి తొలి బంతికే కెప్టెన్ రిషభ్ పంత్(27)ను బోల్తా కొట్టించాడు. వాళ్లంతా పెవిలియన్‌కు క్యూ కట్టారు. దాంతో, వంద లోపే సగం వికెట్లు కోల్పోయింది. ఈ సీజన్‌లో నిలకడగా రాణిస్తున్న ట్రిస్టన్ స్టబ్స్(4), అక్షర్ పటేల్(15)లు సైతం స్వల్ప స్కోర్‌కే పెవిలియన్ చేరారు. ఇంప్యాక్ట్ ప్లేయర్ కుమార్ కుశగ్ర(1)ను ఔట్ చేసిన చక్రవర్తి ఢిల్లీ భారీ స్కోర్ ఆశలకు గండి కొట్టాడు. అయితే.. రసిక్ దార్(8) అండగా కుల్దీప్(35) చివరి దాకా నిలబడి పంత్ సేనకు పోరాడగలిగే స్కోర్ అందించాడు. కోల్‌కతా బౌలర్లు వరణ్ చక్రవర్తికి మూడు, అరోరా, హర్షిత్ రాణాకు రెండేసి వికెట్లు దక్కాయి.

# నీలో ఈ టాలెంట్ కూడా ఉందా.. కుల్దీప్ ఫ్యాన్స్ ఫిదా?



**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**
ఇండియన్ ప్రీమియర్ లీగ్ అనేది ప్రతి ఒక ఆటగాడికి తమ టాలెంట్ ఏంటో నిరూపించుకునేందుకు ఒక మంచి వేదికగా కొనసాగుతూ ఉంటుంది. ఐపీఎల్ లో రాణించిన ఆటగాళ్లకు ఆ తర్వాత అంతర్జాతీయ క్రికెట్లో కూడా మంచి అవకాశాలు లభిస్తూ ఉంటాయి అన్న విషయం తెలిసిందే.దీంతో యువ ఆటగాళ్ల దగ్గర నుంచి అటు స్టార్ ప్లేయర్ల వరకు అందరూ కూడా అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ సత్తా ఏంటో నిరూపించుకోవాలని అనుకుంటూ ఉంటారు ఇంకొంతమంది ఇక అందరికీ తెలిసిన టాలెంట్ కాకుండా తమలో దాగి ఉన్న కొత్త టాలెంట్ ని అందరికీ పరిచయం చేయాలని భావిస్తూ ఉంటారు అని చెప్పాలి. ఈ క్రమంలోనే జట్టులో స్పెషలిస్ట్ బ్యాట్స్మెన్ గా కొనసాగుతున్న వారు ఒక్కోసారి ఏకంగా బౌలర్లుగా మారి రాణించడం చూస్తూ ఉంటాం. ఇంకొన్నిసార్లు ఏకంగా బౌలర్లుగా కొనసాగుతున్న వారు బ్యాటింగ్ చేసి మెరుపు ఇన్నింగ్స్ లతో అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తూ ఉంటారు. ఇక ఇలాంటిది ఏదైనా జరిగింది అంటే చాలు వరల్డ్ క్రికెట్లో హాట్ టాపిక్ గా మారిపోతూ ఉంటుంది అన్న విషయం తెలిసిందే. అయితే ప్రస్తుతం ఐపీఎల్ లో కోల్కతాతో జరిగిన మ్యాచ్లో కూడా ఇలాంటిదే ఒకటి రిపీట్ అయింది ఢిల్లీ జటులో ఉన్న బీకర బ్యాట్స్మెన్లు అందరూ విఫలమైన వేల ఒక బౌలర్ ఆ జట్టును ఆదుకున్నాడు. సాధారణంగా అయితే అతను స్పిన్ బౌలింగ్ తో వరుసగా వికెట్లు పడగొడుతూ జట్టు విజయాలలో కీలకపాత్ర వహిస్తూ ఉంటాడు.

కానీ ఇప్పుడు బౌలర్ గా కాదు ఏకంగా స్పెషలిస్ట్ బ్యాట్స్మెన్ గా అవతారమెత్తాడు. అతను ఎవరో కాదు కుల్దీప్ యాదవ్. కేకేఆర్ తో మ్యాచ్లో బౌలర్ కుల్దీప్ అద్భుత ఇన్నింగ్స్ ఆడిన తీరుపై అందరూ ప్రశంసలు కురిపిస్తున్నారు. 111 పరుగులకు ఎనిమిది వికెట్లు కోల్పోయినప్పుడు బ్యాటింగ్ కి వచ్చిన కుల్దీప్ యాదవ్ 26 బంతుల్లో ఐదు ఫోర్లు ఒక సిక్సర్ సహాయంతో 35 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు

ఇక అత్యధిక ఫోర్లు ఇతనివే కావడం గమనార్హం. దీంతో అందరూ అతనిపై ప్రశంసలు కురిపిస్తున్నారు. నీలో ఈ యాంగిల్ ఉందని అసలు ఊహించలేదు అంటూ అభిమానులు సైతం కామెంట్లు చేస్తూ ఉండడం గమనార్హం.

# టి20 వరల్డ్ కప్ జట్టు ప్రకటన.. ఈసారి ఆ తప్పు చేయని సెలెక్టర్లు?

**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**
భారత క్రికెట్ ప్రేక్షకులు అందరూ గత కొన్ని రోజుల నుంచి టి20 వరల్డ్ కప్ జట్టు ప్రకటన కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తూ ఉన్నారు అన్న విషయం తెలిసిందే. అయితే గత కొంతకాలం నుంచి టీమ్ ఇండియావరల్డ్ కప్ టోర్నీలలో బాగా రాణిస్తూ ఉన్నప్పటికీ ఫైనల్ మ్యాచ్లో మాత్రం ఓడిపోయి అభిమానులు అందరినీ కూడా నిరాశ పరుస్తూ వస్తుంది. ఈ క్రమంలోనే ఇక ఈసారి టి20 వరల్డ్ కప్ లో మాత్రం తప్పకుండా విజయం సాధించాలని లక్ష్యాన్ని పెట్టుకుంది టీమిండియా. అత్యుత్తమ జట్టుతో బరిలోకి దిగేందుకు రెడీ అవుతుంది అని చెప్పాలి. ఈ క్రమంలోనే ఇక భారత జట్టులో ఎవరు సెలెక్ట్ అవుతారు అన్నది ఆసక్తికరంగా మారిపోయింది. ఐపీఎల్ లో బాగా రాణించిన ఆటగాళ్లని ఇక జట్టులోకి సెలక్ట్ చేసే అవకాశం ఉంది అని అభిమానులందరూ కూడా అంచనా వేశారు. అయితే ఒక్క ఆటగాడు విషయంలో మాత్రం సెలెక్టర్లు మళ్లీ తప్పు చేసారేమో అని క్రికెట్ ఫ్యాన్స్ అందరు కూడా అనుకున్నారు.. ఆ ఆటగాడు ఎవరో కాదు సంజూ శాంసన్. గత కొంతకాలం నుంచి అత్యుత్తమ ప్రదర్శన చేస్తున్నప్పటికీ సెలెక్టర్లు మాత్రం వరల్డ్ కప్ ఎంపిక సమయంలో అతని పరిగణలోకి తీసుకోవట్లేదు. ఎవరైనా ఆటగాడు గాయపడినప్పుడు అతన్ని వరల్డ్ కప్ లోకి తీసుకున్నట్లు చేసి మళ్లీ ఇంటికి పంపించేయడం చేస్తున్నారు. దీంతో అతనికి అన్యాయం జరుగుతుందంటూ ఎంతోమంది విమర్శలు చేస్తూ ఉండడం కూడా చూస్తూ ఉన్నాం. కానీ ఇప్పుడు 20వరల్డ్ కప్ కోసం మాత్రం సంజూని ఎంపిక చేశారు. ప్రస్తుతం ఐపీఎల్ లో రాజస్థాన్ కెప్టెన్ గా, ఆటగాడిగా కూడా సూపర్ సక్సెస్ అవుతున్న సంజూ శాంసన్ ను వరల్డ్ కప్ జట్టులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో అభిమానులు ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.



అయితే సెలెక్టర్లు ఈసారి సంజూ శాంసన్ విషయంలో ఎలాంటి తప్పు చేయలేదని అతని వరల్డ్ కప్ జట్టులోకి ఎంపిక చేసి మంచి పని చేశారు అంటూ భారత క్రికెట్ ఫ్యాన్స్ కామెంట్ చేస్తూ ఉండడం గమనార్హం.

# కీలక ప్లేయర్‌ను పక్కన పెట్టిన సెలెక్టర్లు?

**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**
భారత క్రికెట్ ప్రేక్షకులు అందరూ ఎదురుచూస్తున్న సమయం రానే వచ్చింది. ఇటీవల బిసిసిఐ టి20 వరల్డ్ కప్ కోసం ఎంపిక చేసిన జట్టు సభ్యుల వివరాలను ప్రకటించింది. ఈ క్రమంలోనే ఈసారి వరల్డ్ కప్ లో ఎవరికి చోటు దక్కుతుందా అని అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూడగా.. ప్రస్తుతం ఐపీఎల్ లో రాణిస్తూ ఫుల్ ఫామ్ లో ఉన్న ఆటగాళ్ళకి పెద్దపీట వేశారు టీమ్ ఇండియా సెలెక్టర్లు. ఈ క్రమంలోనే కొంతమంది కీలక ఆటగాళ్లకు ఊహించని రీతిలో చేదు అనుభవమే



ఎదురైంది అని చెప్పాలి. అయితే తప్పకుండా వరల్డ్ కప్ జట్టులో చోటు సంపాదించుకుంటాడు అనుకున్న అటు కేఎల్ రాహుల్ ను మాత్రం సెలెక్టర్లు జట్టు ఎంపికలో పరిగణలోకి తీసుకోకపోవడం గమనార్హం. గత కొంతకాలం నుంచి అతను టీమిండియాలో కీలక ఆటగాడిగా కొనసాగుతున్నాడు. మంచి టెక్నిక్ ఉన్న బ్యాట్స్మెన్ గా కూడా అతనికి గుర్తింపు. ఓపెనర్ గా బరిలోకి మంచి ఆరంభాలు అందిస్తూ ఉంటాడు. ఏ స్థానంలో బ్యాటింగ్ చేసిన రాణిస్తాడు. వికెట్ కీపర్ గా కూడా అతను సేవలందిస్తున్నాడు. అయితే ప్రస్తుతం ఐపీఎల్ సీజన్లో మాత్రం ఫామ్ కోల్పోయి ఇబ్బంది పడుతున్నాడు కేఎల్ రాహుల్. దీంతో అతన్ని టి20 వరల్డ్ కప్ జట్టులో ఎంపిక చేసే అవకాశం తక్కువే అని అందరూ అనుకున్నారు. అందరూ అనుకున్నట్లుగానే సెలెక్టర్లు అతన్ని పక్కకు పెట్టారు. ఏకంగా ఓపెనర్ గా రోహిత్ శర్మకు జోడిగా యశస్విజైస్వాల్ ఎంపిక చేశారు. దీంతో కేఎల్ రాహుల్ ని పక్కకు పెట్టేశారు. అయితే రాహుల్ లాంటి ప్లేయర్ని పక్కన పెట్టడంతో అతని అభిమానులు నిరాశకు గురయ్యారు. కనీసం రిజర్వ్ బెంచ్ లో కూడా కేఎల్ రాహుల్ కి సెలక్టర్లు చోటు ఇవ్వకపోవడం గమనార్హం.

## శరీరాన్ని బలంగా మార్చే ఎండుద్రాక్ష



**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**

ఎండుద్రాక్షలో విటమిన్లు ఇ, సి, కె, బి, ఎ కాకుండా ఎండుద్రాక్షలో ఐరన్, బి-కాంప్లెక్స్‌తో సహా అనేక ముఖ్యమైన యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. ఎండుద్రాక్ష కరిగే ఫైబర్‌కు మంచి మూలం. ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. కడుపు సమస్యలను తగ్గిస్తుంది. ఎముకల బలానికి తోడ్పడుతుంది. శరీరంలో ఐరన్ లోపాన్ని తొలగిస్తుంది. ఇది దంతాలు, ఎముకలను కూడా బలపరుస్తుంది. చర్మ సంరక్షణలో కూడా ఎండుద్రాక్ష ఎంతగానో తోడ్పడుతుంది. ఎండుద్రాక్షలో ఉండే యాంటీ-ఆక్సిడెంట్లు వృద్ధాప్యాన్ని పెంచే హానికరమైన ఫ్రీ రాడికల్స్ తో పోరాడుతాయి. ఎండుద్రాక్ష పూర్తి ప్రయోజనాలను పొందడానికి, మీరు ఐదు నుండి ఆరు గంటల పాటు నీటిలో నానబెట్టిన 5 నుండి 6 ఎండుద్రాక్షలను తినాలి. నానబెట్టిన ఎండుద్రాక్ష మీ శరీరానికి మరింత మేలు చేస్తుంది. ఎండు ద్రాక్షలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు నోటి దుర్వాసనను పోగోడుతుంది. నోటి దుర్వాసనకు కారణమయ్యే బ్యాక్టీరియాను నివారించడంలో ఎండు ద్రాక్ష సహాయపడుతుంది. ఎండు ద్రాక్షను నీటిలో నానబెట్టి, ప్రతి రోజూ ఉదయం పరగడుపున తీసుకోవడం వల్ల అనీమియా సమస్య ఉండదు. శరీరంలో టాక్సిన్స్ ను నివారించడంలో ఎండు ద్రాక్ష ఉపయోగపడుతుంది. కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. హార్ట్ డిసీజ్ ను నివారిస్తుంది. ఎండు ద్రాక్షలో ఫైబర్ కంటెంట్ తో పాటు ఇతర న్యూట్రీషియన్స్ కూడా అధికంగా ఉంటాయి. కొలెస్ట్రాల్ లెవల్స్ కంట్రోల్ చేస్తుంది. ఎండు ద్రాక్షలో ఉండే నేచురల్ ఫ్రక్టోజ్ ఎనర్జీ లెవల్స్ ను పెంచుతుంది. ఎండు ద్రాక్షను రెగ్యులర్ డైట్ లో చేర్చుకుంటే, వీక్ నెస్ ను తగ్గిస్తుంది. అయితే పరిమితంగా మాత్రమే తీసుకోవాలి. ఎండు ద్రాక్షను రెగ్యులర్ డైట్ లో చేర్చుకోవడం వల్ల కిడ్నీ ఇన్ఫెక్షన్, కిడ్నీ ఫెయిల్యూర్ లక్షణాలను నివారిస్తుంది. కంటి చూపును మెరుగుపరుస్తుంది. ఎండు ద్రాక్షలో ఉండే యాంటీ యాక్సిడెంట్స్, విటమిన్ ఎ, బీటా కెరోటిన్, అన్ని రకాల న్యూట్రీషియన్స్ ను కంటి చూపును మెరుగుపరచడంలో తోడ్పడుతుంది.

## కంటి చూపుకు పదును పెట్టే జీడిపప్పు..



**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**

జీడిపప్పు రుచికే కాదు ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. రోజువారీ ఆహారంలో జీడిపప్పును చేర్చుకోవడం వల్ల ఆరోగ్యంలో ఎన్నో మార్పులు సంభవిస్తాయి.ఇందులో ఒమేగా 3, డైటరీ ఫైబర్, మెగ్నీషియం, జింక్, ఐరన్, ఫాస్ఫరస్ పుష్కలంగా ఉంటాయి. ఇందులోని పోషకాలు చర్మం, జుట్టు, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరిచి, కంటి చూపుకు పదును పెడుతుంది.జీడిపప్పు తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలలో ముఖ్యమైనది జీవక్రియను నియంత్రించడం. అవును.. ఇందులోని మెగ్నీషియం కొవ్వు, కార్బోహైడ్రేట్ల జీవక్రియను నియంత్రించడంలో సహాయపడుతుంది.అలాగే జీడిపప్పులోని ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్‌లు జీవక్రియను వేగవంతం చేయడంలో సహాయపడతాయి. ఇవి కొవ్వును కాల్చడంలోనూ సహాయపడతాయి. ఇది బరువు తగ్గడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.జీడిపప్పులో పీచు, ప్రోటీన్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి వీటిని ప్రతిరోజూ పరిమిత మోతాదులో తినడం వల్ల బరువు అదుపులో ఉంచుకోవడానికి ఉపయోగపడుతుంది. ఇందులో విటమిన్ ఇ పుష్కలంగా ఉంటుంది. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. దీనిలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. వీటిని రోజూ తీసుకుంటే ఎముకలు దృఢంగా తయారవుతాయి. జీడిపప్పు మెదడు ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. ఇందులో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉండటం వల్ల మెదడు సజావుగా పనిచేస్తుంది. జీడిపప్పులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. జీడిపప్పులో ఉండే లుటిన్, జియాక్సంతిన్ అనే యాంటీ ఆక్సిడెంట్లు కంటి సమస్యలను నివారిస్తాయి. కంటి ఆరోగ్యాన్ని కాపాడతాయి.

# పొట్టను లవంగంతో కరిగించవచ్చు..!

**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**

ఈ మధ్యకాలంలో జీవన విధానం, మారిన ఆహారపు అలవాట్లు కారణంగా మన శరీరం మన కంట్రోల్ లేకుండా పోతుంది.మరీ ముఖ్యంగా అధిక బరువు, పొట్ట చుట్టూ కొవ్వు పేరుకుపోవడం, మధుమేహం, గుండె జబ్బులు చుట్టుముడుతూ ఉన్నాయి.అందులోను వందలో 90 మంది పొట్టచుట్టూ కొవ్వు పేరుకుపోయి,అధిక బరువు సమస్యను ఎదుర్కొంటు ఉన్నారు.వీరికి ఆరోగ్యం క్రమంగా దెబ్బతినడమే కాకుండా,అందం కూడా తగ్గుతూ ఉంటుంది.ఇలాంటి సమస్యలన్నీ దూరం చేయడానికి మనకు ప్రకృతిలో లభించే కొన్ని పదార్థాలు అద్భుతంగా పనిచేస్తాయి.అందులో భాగంగా లవంగం చాలా బాగా ఉపయోగపడుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.మీరు కూడా ఇలాంటి సమస్యతో బాధపడుతూ ఉన్నారా..ఇంకెందుకు ఆలస్యం లవంగాలను ఎలా ఉపయోగించాలో,వాటి ప్రయోజనాలు ఏంటో మనము తెలుసుకుందాం పదండి.. సాధారణంగా లవంగాలను మసాలా దినుసులతో తయారుచేసే ఆహార పదార్థాలలో మాత్రమే వాడుతూ ఉంటాము.కానీ రోజుకు రెండు లవంగాలను కషాయం రూపంలో కానీ,పొడి చేసి స్మూతీలపైన,సలాడ్లపై చల్లి



తీసుకోవడం వల్ల,పొట్ట చుట్టూ పేరుకుపోయిన కొవ్వు క్రమంగా కరుగుతూ వస్తుంది. ఎందుకంటే.. లవంగాల్లో యాంటీ ఆక్సిడెంట్స్, యాంటీ ఒబెసిటీ, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా లభిస్తాయి. ఫ్లేవనాయిడ్స్,ఫెనోలిక్,విటమిన్ లు కూడా విరివిగా దొరుకుతాయి.వీటిని క్రమం తప్పకుండా రోజూ తీసుకోవడంతో,మన శరీరంలో ఉన్న వ్యర్థాలను,చెడు కొవ్వులను ఈజీగా తొలగిస్తాయి.దీనితో పొట్ట చుట్టూ పేరుకుపోయిన కొవ్వు కరగడమే కాకుండా,ప్రాణాంతకమైన వ్యాధులు రాకుండా అడ్డుకుంటాయి. అంతేకాక మన పొట్ట లోపల ఆరోగ్యంగా ఉందో లేదో మనం తెలుసుకోలేము.అందువల్ల లవంగాల వంటివి రోజుకు రెండు చొప్పున తీసుకోవడంతో,అవి పొట్టలోపల అంతా క్లీన్ చేస్తాయి.జీర్ణక్రియ వేగవంతం అవుతుంది.

# ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఫ్రూట్ జ్యూస్ తాగుతున్నారా..?




**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**


ఉదయాన్నే నిద్రలేచిన తర్వాత మనమందరం ఆరోగ్యకరమైన, రిఫ్రెష్‌గా ఏదైనా తినాలని లేదా త్రాగాలని కోరుకుంటాము. అటువంటి పరిస్థితిలో మనలో చాలా మంది ఉదయం ఖాళీ కడుపుతో ఫ్రూట్ జ్యూస్ తాగడం ద్వారా రోజును ప్రారంభిస్తారు. తాజా పండ్లతో చేసిన జ్యూస్ మంచి రుచిని కలిగి ఉంటుంది. పోషకాలు కూడా పుష్కలంగా లభిస్తాయి. అందువల్ల మీరు ఖచ్చితంగా ఫ్రూజ్ జ్యూస్ తాగాలి. కానీ, మీరు ఇలాంటి అలవాట్ల కారణంగా చేసే చిన్న చిన్న పొరపాట్లు మీకు ప్రయోజనం కంటే.. ఎక్కువ హాని కలిగించవచ్చు. అవును, మీరు ఖాళీ కడుపుతో పండ్ల రసం తాగితే, అది మీకు హానికరం. ఖాళీ కడుపుతో జ్యూస్ తాగడం వల్ల మీకు ఎలాంటి హాని కలుగుతుందో ఇక్కడ తెలుసుకుందాం. అన్ని రకాల పండ్లలో ఫైబర్ ఉంటుంది. ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. ఇది రక్తంలోకి చక్కెరను నెమ్మదిగా విడుదల చేస్తుంది. తద్వారా రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచుతుంది. కానీ పండ్ల రసంలో ఫైబర్ ఉండదు. ఇది రక్తంలో చక్కెరను నియంత్రించలేదు. ఈ కారణంగా రక్తంలో చక్కెర స్థాయి పెరుగుతుంది. ఇదీ కాకుండా, పండ్ల రసంలో ఎక్కువ చక్కెర ఉంటుంది. దీంతో రక్తంలో చక్కెర స్థాయి కూడా పెరుగుతుంది. పండ్ల రసంలో అధిక మొత్తంలో చక్కెర ఉంటుంది. దీని కారణంగా చక్కెర స్థాయి అకస్మాత్తుగా పెరుగుతుంది. కానీ, అది కూడా సమానంగా త్వరగా పడిపోతుంది. దీని కారణంగా శక్తి లేకపోవడం, అలసటగా అనిపిస్తుంది. శరీరానికి శక్తి కోసం కేలరీలు అవసరం కాబట్టి, త్వరగా ఆకలిగా అనిపిస్తుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో జ్యూస్ తాగడం వల్ల మీ దంతాలకు నష్టం వాటిల్లుతుంది. వాస్తవానికి, పండ్ల ఆమ్లత్వం రసంలో పేరుకుపోతుంది. ఇది ఎనామెల్ అని పిలువబడే దంతాల పై పొరను దెబ్బతీస్తుంది. దీని కారణంగా, దంతాలలో కుహరం, సున్నితత్వం కూడా సంభవించవచ్చు. పండ్లలో ఉండే ఫైబర్ జీర్ణక్రియకు చాలా ముఖ్యమైనది. ఫైబర్ ప్రేగులలో ఆహారాన్ని సులభంగా తరలించడంలో సహాయపడుతుంది, దీని కారణంగా ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. మలబద్ధకం వంటి సమస్య ఉండదు. కానీ పండ్ల రసాలలో ఫైబర్ ఉండదు. దీని కారణంగా అవి జీర్ణక్రియకు సహాయపడవు.

# ఉలవలతో కరుగును రాళ్లు..!

**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**

ఉలవలను ఉడికించి లేదా మొలకెత్తించి కూడా తీసుకోవచ్చు. ఇవి అనేక రోగాలను నివారిస్తాయి. శరీరంలోని గ్లూకోజ్ ను అదుపు చేయడంలో ఉలవలు ఎంతో మేలు చేస్తాయి. ఇదే కాదు ఉలవలు బీపీని కూడా అదుపులో ఉంచుతాయి. రక్తహీనతతో బాధపడేవారు తరచూ ఉలవలను కషాయంగా కాని, చారు రూపంలా గాని తీసుకుంటే శరీరంలో కొత్త రక్తం వస్తుంది. ఉలవల్లో ప్రొటీన్లు అధికంగా ఉన్నాయి. ఇవి శరీరానికి శక్తిని ఇచ్చి నీరసం, నిసత్తువను తగ్గిస్తాయి. ఎదిగే పిల్లలకు వారి శరీర నిర్మాణం చక్కగా ఉండేందుకు ఉలవలు ఎంతో మేలు చేస్తాయి. కిడ్నీలో రాళ్లను నయం చేయడానికి ఉలవలను ఉపయోగించవచ్చు. ఇది ఫినోలిక్ సమ్మేళనాలు, ఫ్లేవనాయిడ్లు, స్టెరాయిడ్లు మరియు సపోనిన్లు వంటి అనేక ఫైటోకెమికల్స్‌ను కలిగి ఉంటుంది. కిడ్నీ సమస్యలను నివారించడంలో ఉలవలు ప్రభావవంతంగా పనిచేస్తాయి. వీటిలోని





పోషకాలు కిడ్నీ రాళ్లు ఏర్పడకుండా కాపాడతాయి. రోజూ ఉదయాన్నే ఉలవల నీటిని తీసుకోవడం వల్ల శరీరంలోని మూత్రపిండాల్లో రాళ్లు తొలగిపోతాయి. పెరిగే పిల్లలకు ఉలవలు తినిపిస్తే చాలా మంచిది. ఇవి పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలలో సహాయపడతాయి. వారిని బలంగా ఉంచుతాయి. తరచూ ఎక్కిళ్లు వస్తుంటే ఉలవలు తీసుకోవడం చాలా మంచిది. ఉలవలు తినడం ద్వారా ఎక్కిళ్లు రాకుండా ఉంటాయి. బరువు ఎక్కువగా ఉన్నవారు ఉలవలు తింటే చాలా మంచిది. వీటిలోని ఫైబర్ శరీరంలో చెడు కొలెస్ట్రాల్ కరిగించడంలో సహాయపడుతుంది. తద్వారా బరువు నియంత్రణలో ఉంచుతుంది. ఉలవల్లో ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇది పేగు కండరాల కదలికల్ని మెరుగుపరుస్తుంది. తద్వారా మలం సాఫీగా వచ్చేలా చేసి మలబద్ధకం సమస్యను నివారిస్తుంది. ఓ కప్పు ఉలవ చారుకు సమానంగా కొబ్బరి నీళ్లు తీసుకుంటే మూత్రంలో మంట నుంచి ఉపశమనం పొందవచ్చు. తరచూ మూత్రంలో మంటతో బాధపడేవారు ఈ చిట్కా ట్రై చేయండి.